1St Happy Work Anniversary. Year

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152



Good for Health
Best for Readers
THE POWER OF PEN RK



సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 2 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 2 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-


# కార్యకర్తల వల్లే విజయం




**మొన్నటి ఎన్నికల్లో కరెక్ట్ గా చేసుంటే పులివెందుల కూడా మనదే అయ్యేది: సీఎం చంద్రబాబు**

**జీడీ నెల్లూరులో టీడీపీ కార్యకర్తలతో చంద్రబాబు సమావేశం**

**ఇక క్రమం తప్పకుండా కార్యకర్తలను కలుస్తుంటానని వెల్లడి**

**వైసీపీ నేతలకు సాయం చేస్తే పాముకు పాలు పోసినట్టేనని స్పష్టీకరణ**

**చిత్తూరు జిల్లా**

చిత్తూరు జిల్లా జీడీ నెల్లూరులో నేడు పేదల సేవలో కార్యక్రమం అనంతరం సీఎం చంద్రబాబు నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యకర్తలను చూస్తే తనకు కొండంత ధైర్యం వస్తుందని అన్నారు. గత 8 నెలలుగా పరిపాలనలో నిమగ్నమయ్యానని, అందుకే పార్టీ శ్రేణులతో సమావేశం కాలేకపోయానని వివరణ ఇచ్చారు. మళ్లీ ఇన్నాళ్లకు కుటుంబ సమానులైన కార్యకర్తలను కలుసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. “30 ఏళ్ల తర్వాత జీడీ నెల్లూరు కోటపై టీడీపీ జెండా ఎగురవేశాం. పార్టీ విజయం కోసం కార్యకర్తలు ప్రాణం పెట్టి పనిచేశారు. మీకు నేను పూర్తిగా సహకరిస్తా. ఈ నియోజకవర్గం పార్టీకి కంచుకోటగా మార్చాలి. తంబళ్లపల్లి, పుంగనూరులో కొంచెం గురి తప్పాం తప్ప జిల్లా అంతటా టీడీపీ జెండా ఎగిరింది. వై నాట్ 175, వై నాట్ కుప్పం అన్నవాళ్లు ఇప్పుడు ఏమయ్యారు.? మొన్నటి ఎన్నికల్లో సరిగా చేసుకుని ఉంటే పులివెందులలోనూ మనమే గెలిచేవాళ్లం. పార్టీ స్థాపించిన నాటి నుంచి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అనేక సమస్యలు ఎదుర్కొన్నాం. ఈసారి మనం పకడ్బందీగా వ్యవహరించడంతో ఉమ్మడి జిల్లాలో 12 స్థానాలు గెలిచాం. మిమ్మల్ని, నన్ను ఎన్ని ఇబ్బందుల పెట్టినా ప్రాణాలు పోయినా పర్వాలేదు గానీ, - మిగతా3లో



**అలా మాట్లాడినందుకే ఒక వ్యక్తి జైల్లో**

## లబోదిబోమంటున్నాడు

**మార్చి 14న పిఠాపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభ**

**సభ నిర్వహణ కమిటీలతో నేడు పీఏసీ చైర్మన్ నాదెండ్ల సమావేశం**

**పవన్ వంటి నేతలను తిడితే హీరోలు కాదు జీరోలు అవుతారని వెల్లడి**

**అమరావతి**

జనసేన పార్టీ ఆవిర్భావ సభ మార్చి 14న పిఠాపురంలో జరగనున్న నేపథ్యంలో, పార్టీ ఆవిర్భావ సభ నిర్వహణ కమిటీలతో జనసేన పీఏసీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు సమావేశమయ్యారు. కాకినాడలో జరిగిన ఈ సమావేశంలో నాదెండ్ల మాట్లాడుతూ, సభ నిర్వహణపై కమిటీలకు దిశానిర్దేశం చేశారు. - మిగతా3లో



## స్థానికంకోసం ఎలుగెత్తి చాటాలి

- భారతీయ ఉత్పత్తులు విదేశాలకు వెళుతున్నాయి
- ప్రచారోద్యమం సత్ఫలితాలు సాధిస్తోంది
- 'ప్రపంచం 21వశతాబ్దపు భారత్‌ను ఆసక్తితో పరికిస్తున్నది
- ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు

# దేశంలోనే ఏపీ పోలీసులు టాప్

**నేర రహిత సమాజస్థాపన కోసం కృషి**

**నిజాయితీగా విధులు నిర్వర్తించాలి**

**శిక్షణ పొందిన 394 ఎస్సైల్లో 97 మంది మహిళలు ఉండటం గర్వకారణం**

**6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలు త్వరలో భర్తీ**

**శిక్షణలో ప్రతిభ చూపిన వారికి పతకాలు, ట్రోఫీలు అందజేత**

**అనంతపురంలో ఘనంగా ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్‌లో హోం మంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా**



**అనంతపురం**

పోలీసు ఉద్యోగం మిగతా ఉద్యోగాల వంటిది కాదు. పోలీస్ శాఖలో భాద్యత కలిగిన సబ్ ఇన్‌స్పెక్టర్లుగా మీరు ప్రవేశిస్తున్నారు. నిజాయితీ, నిష్పక్షపాతం, బాధితులపట్ల సానుభూతి, విధిపట్ల నిబద్ధత. గౌరవప్రదమైన ఈ ఉద్యోగంలో మీరు సమాజాన్ని సుస్థిరంగా ఉంచి శాంతిభద్రతలు కాపాడే కీలక బాధ్యతలు కలిగి ఉంటారు. ప్రజల ధన, మాన, ప్రాణాలను రక్షించి, నేరాలను కట్టుదిట్టంగా అరికట్టడానికి, అలాగే చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేయడానికి మీరు సమర్థవంతంగా పనిచేయాల్సిన ఆవశ్యకత వుంది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ, బాధితులకు న్యాయం చేయడం ద్వారానే వారికి భరోసా కలుగుతుంది అని అనంతపురంలోని పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 394 ఎస్ఐలను ఉద్దేశించి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న 394 మంది ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమం శనివారం ఘనంగా - మిగతా3లో



## మణిపూర్ సంక్షోభం..

- జనసంచారంపై ఉన్న ఆంక్షలను ఎత్తేయాలని..
- మార్చి 8వ తేదీ నుంచి ఆ రాష్ట్రంలో సాధారణ స్థితి నెలకొల్పాల్సిందే
- మార్చి 8వ తేదీ నుంచి మణిపూర్ లో అన్ని రోడ్లపై ప్రజలు స్వేచ్ఛగా తిరగాలి
- ఎవరైనా జనసంచారానికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు
- హోం శాఖ మంత్రి అమిత్ షా



## ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు చర్యలు

- ఆ వాహనాలకు ఇంధనం బంద్..!
- కాలుష్య నియంత్రణకు ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు
- పర్యావరణ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా.
- పాత వాహనాలపై ఆంక్షలు, స్మోగ్ నిరోధక చర్యలు తప్పనిసరి



**పోసాని కృష్ణమురళికి**

## తీవ్ర అస్వస్థత

**అన్నమయ్య జిల్లా:**

కూటమి సర్కార్ అక్రమంగా పెట్టిన కేసులో అరెస్టైన ప్రముఖ నటుడు, రచయిత పోసాని కృష్ణమురళి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దాంతో సబ్ జైలు నుంచి రాజంపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షలు చేసిన వైద్యులు.. ఈసీజీతో పాటు మరికొన్ని రక్త పరీక్షలు నిర్వహించారు. బీపీతో పాటు ఈసీజీలో తేడాలున్నట్లు వైద్యులు గుర్తించారు. మెరుగైన చికిత్స కోసం పోసానిని కడప రిమ్స్‌కు తరలించారు. గత రాత్రి నుంచి ఛాతి నొప్పితో బాధపడుతున్న పోసాని.. కొంతకాలంగా కడుపులో ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్నారు. ఎడమ భుజం నొప్పితో ఇబ్బందిపడుతున్నారు. తీవ్రమైన గొంతునొప్పితో కూడా బాధపడుతున్న పోసాని.. మాట్లాడానికి కూడా - మిగతా3లో

# దేశంలోనే ఏపీ పోలీసులు టాప్

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం హెూం మంత్రి మాట్లాడుతూ.. ఎంతో కష్టపడి ఉద్యోగం సాధించారు. డ్యూటీని నిజాయితీగా, సమర్థవంతంగా ర్వర్తించడంతోపాటు ప్రజలకు నిష్పక్షపాతంతో కూడిన సేవలను అందించాలి. నూతనంగా ఎస్ఐలుగా శిక్షణ పూర్తిచేసుకున్న వారిలో 97 మంది మహిళలు ఉండటం సంతోషంగా వుంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్త సారథ్యంలోని ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ తన మెరుగైన పనితీరుతో ప్రజలను ఆకట్టుకుంటోంది. దేశంలోనే ఏపీ పోలీసులకు ఒక ప్రత్యేకత ఉంది. నేడు రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా నేర రహిత సమాజ స్థాపన కోసం మన ప్రభుత్వం పని చేస్తుంది. రాష్ట్రం లో ఒక ప్రధాన సమస్య గంజాయి. గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం. గంజాయి, డ్రగ్స్ పై సదస్సులు పెట్టి ప్రజల్లో అవగాహన తీసుకురావాలి. ఈ గంజాయి నిర్మూలనకు యాంటి నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసి పూర్తిగా గంజాయి, డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా చేయడమే ధ్యేయంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది. కానిస్టేబుల్ నియామక ప్రక్రియను త్వరలోనే పూర్తి చేసి 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేస్తాము. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ.. ఈరోజు నుండీ పదవీ విరమణ పొందే వరకు ఈ ప్రతిజ్ఞలోని అంశాలను మరువకూడదు. మానవ హక్కులను కాపాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలకు అనుగుణంగా పని చేయడాన్ని ఎప్పుడు మరువకూడదు. చట్టపరంగా పని చేయాలి. పోలీసు సేవలు అవసరమైన వారి పట్ల మరింత సానుభూతితో ఉండాలి. మారుతున్న నేరాలకు అనుగుణంగా మనము అప్ డేట్ అయ్యి వాటిని ఛేదించాలి. ప్రస్తుతం సైబర్ నేరాలు విస్తతమయ్యాయి. ఈ నేరాలకు కారణాలేవైనా కట్టడి



కోసం ప్రతీ జిల్లాలోను సైబర్ స్టేషన్ ఏర్పాటుకు కషి జరుగుతోంది. మహిళలు, చిన్నారులు, అణగారిన వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి గట్టి చర్యలు తీసుకుంటున్నాము. సైంటిఫిక్ ఎయిడ్స్ లను వినియోగించి కేసుల దర్యాప్తుల్లో నాణ్యతను పెంచి నిందితులకు శిక్షలు పడేలా కషి చేస్తున్నాము. ముఖ్యంగా ప్రజలకు జవాబుదారీతనంగా ఉండటం, చివరి వరకు నిజాయితీగా, అంకితభావంతో పారదర్శకంగా విధులు నిర్వర్తించడం ప్రతీ పోలీసుకు ముఖ్యం. డ్రోన్ టెక్నాలజీ %–% ఆడియో%–%మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడం ద్వారా ఏజెన్సీ ప్రాంతాలలో గంజాయి సాగుతో సహా వివిధ నేరాలపై నిఘా మరియు ట్రాఫిక్‌ను ప్రత్యక్షంగా పర్యవేక్షించడానికి డ్రోన్‌లను విస్తతంగా ఉపయోగిస్తున్నారు. అనంతరం శిక్షణ సమయంలో ఫైరింగ్, ఇండోర్, అవుట్ డోర్ విభాగాలలో రాణించిన, ప్రతిభ కనపరిచిన శిక్షణార్థులకు రాష్ట్ర హెూంశాఖామాత్యుల చేతుల మీదుగా పతకాలు, ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైనింగ్స్ విభాగం ఐజీపీ కె.వి మోహన్ రావు, ఏపీఎస్పీ బెటాలియన్స్ విభాగం ఐజీపీ రాజకుమారి, కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల ఎస్పీలు పి. జగదీష్, వి.రత్న, అధకారులు రాధిక, మీనా, తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఎమ్మెస్ రాజు, పల్లె సింధూర రెడ్డి, పిటిసి కోర్స్ డైరెక్టర్ మల్లికార్జున వర్మ పాల్గొన్నారు.

# కార్యకర్తల వల్లే విజయం

-మొదటిపేజీ తరువాయి

వారికి లొంగబోమని పోరాడటంతో 93 శాతం సీట్లు గెలిచాం" అని వివరించారు.

ఆ రోజు టీడీపీని నేనే ఓడించుకున్నా

2004, 2019లో పార్టీని నేనే ఓడించుకున్నా. రాష్ట్రాన్ని బాగు చేయాలని, ప్రజల తలరాతలు మార్చాలని మిమ్మల్ని (కార్యకర్తలను) పట్టించుకోకుండా పని చేశా. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అగ్రభాగాన నిలబెట్టా. 2004లో ఓడిపోయాక అధికారంలోకి రావడానికి 10 ఏళ్లు పట్టింది. మళ్లీ 2014లో చాలా సమస్యలు వచ్చాయి. రెండు రాష్ట్రాల్లో పార్టీని కాపాడుకోవడం చారిత్రాత్మక అవసరం. కానీ సమైక్య ముసుగులో వైసీపీ విభజన కోరుకుంది. అయినా ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మనల్ని గెలిపించారు.

2014–2019 మధ్య అవిశ్రాంతంగా పనిచేసి 13.5 గ్రోత్‌రేట్ సాధించాం. ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిందంటే దానికి కారణం ప్రజలకు మంచి చేయకపోవడం వల్ల కాదు... కార్యకర్తల్లో అసంతృప్తి వల్లే. మీలో అనువణువు పసుపు రక్తం తప్ప మరొకటి ఉండదు. మీతో నేను మాట్లాడకుంటా ఉంటే మీరు కూడా నాపై అసంతృప్తిలో ఉంటారు. అందుకే కార్యకర్తల కోసం సమావేశం ఏర్పాటు చేశాను.

నాకు, కార్యకర్తలకు మధ్య దూరం ఉండదు

మునుపు ఎన్నికలయ్యాక కేడర్ కోసం ఆలోచించలేకపోయాం. కానీ ఈసారి కార్యకర్తలకు, నాకు గ్యాప్ ఉండదు. పర్యటనకు వెళ్లిన ప్రతిచోటా కార్యకర్తలు, నేతలతో సమావేశమవుతా. ప్రభుత్వంలో ఉన్న మనం ప్రజల కోసం ఏం చేస్తున్నామో చెప్పడానికి కూడా సోషల్ మీడియా ఒక ఆయుధం...ప్రజలకు సమాచారం త్వరగా చేరవేయడంలో కీలకంగా ఉంటుంది. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి.




**వారికి మేలు చేస్తే పాముకు పాలు పోసినట్టే**

వైసీపీ నేతలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపకారం చేసే పరిస్థితి ఉండకూడదు. ఈ విషయం నేతలకు నేరుగా, గట్టిగా చెబుతున్నా. వైసీపీకి ఉపకారం చేస్తే పాముకు పాలు పోసినట్లే. శ్రేణులు కూడా ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు కాకుండా నాయకత్వం కింద పనిచేయాలి. ఎమ్మెల్యేలు, ఎంపీలు వన్ టైంగా చూసుకోవద్దు. మీరు రాజకీయాల్లో ఉన్నన్నాళ్లు ప్రజాప్రతినిధులుగా ఉండాలి. కార్యకర్తలకు మీరు అండగా ఉండాలి, అందుబాటులో ఉండాలి నాకు ఎన్ని పనులున్నా ఎక్కడికెళ్లినా కార్యకర్తలను కలవడం బాధ్యతగా పెట్టుకుంటా. మొన్నటి ఎన్నికల్లో నా మిత్రులను కూడా పక్కనబెట్టా. అవసరమైతే మీతో కలిసి టీ తాగుతా, భోజనం చేస్తానని చెప్పాగానీ పార్టీని త్యాగం చేయనని నా మిత్రులకు స్పష్టంగా చెప్పాను" అని చంద్రబాబు వివరించారు.

# తల్లికి వందనం పథకంలో వడపోత

నెల్లూరు,: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బడ్జెట్ లో అయితే నిధులు కేటాయించారు. అయితే ఈ పథకాలకు సంబంధించి నిధులు సరిపోతాయా? లేవా? అన్నదానిపై చర్చ జరుగుతుంది. ఈ ఏడాది రెండు సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తామని ప్రకటించడంతో బడ్జెట్ లో ఎంత మేరకు నిధులు కేటాయిస్తారన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే రెండు పథకాలకు అరకొరగా నిధులు కేటాయించారని, ఇది దేనికి సంకేతమని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలను ఈ ఏడాది అమలు చేస్తామని ప్రకటించింది. అన్నదాత సుఖీభవ పథకానికి 6,300 కోట్ల రూపాయలను కేటాయించింది. ఈ పథకం అమలు చేయాలంటే దాదాపు పదివేల కోట్ల రూపాయలు అవసరం కాగా, 6,300 కోట్ల రూపాయలను కేటాయించడం చర్చనీయాంశమైంది. ఇక ఈ పథకాన్ని ఎప్పటి నుంచి అమలు చేస్తామని బడ్జెట్ ప్రసంగంలో పయ్యావుల కేశవ్ చెప్పలేదు. ఈ ఏడాది మాత్రం అమలు చేస్తామని చెప్పారు. అంటే వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి అమలు చేస్తారని భావించాలి. కేంద్ర ప్రభుత్వం జూన్ లేదా జులై నెలలో విడుదల చేసే పీఎం కిసాన్ పథకం నిధులతో పాటు అన్నదాత సుఖీ భవ పథకాన్ని కూడా అమలు చేసే అవకాశాలున్నాయి. రైతులు ఇందుకోసం మరో మూడు నెలలు వెయిట్ చేయాల్సి ఉంటుందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇక తల్లికి వందనం కార్యక్రమం ఈ ఏడాది ప్రభుత్వం అమలు చేయనుంది. మే నెల నుంచి అమలు చేస్తామని స్పష్టంగా బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. అయితే ఈ పథకం కింద 9,407 కోట్ల రూపాయల నిధులను మాత్రమే కేటాయించిందంటున్నారు. దాదాపు పదమూడు నుంచి పధ్నాలుగు వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయని చెబుతున్నారు. చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంత తక్కువ స్థాయిలో నిధులు కేటాయించడం పై పలు అనుమానాలు కలుగుతున్నాయని విపక్ష నేతలు అంటున్నారు.. ఈ రెండు పథకాలను ప్రస్తుతం బడ్జెట్ లో కేటాయించిన నిధులతో అమలు చేయాలంటే ప్రభుత్వం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందంటున్నారు. ప్రధానంగా లబ్ధిదారుల ఎంపికలోనే జల్లెడ పట్టే అవకాశముంది. స్పష్టమైన అర్హతలతో పాటు దారిద్ర్య రేఖకు దిగువన ఉండటమే కాకుండా విద్యార్థుల హాజరు కూడా తల్లికి వందనం పథకంలో తీసుకునే అవకాశముంది. అలాగే అన్నదాత సుఖీభవ పథకం కింద కూడా పీఎం కిసాన్ పథకం పొందే రైతులకు మాత్రమే చెల్లించే అవకాశలున్నాయి. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే జమ చేస్తామని చెబుతుంది కాబట్టి ఆ రకమైన నిర్ణయం తీసుకునే అవకాశముందని చెబుతున్నారు. ఇక కౌలు రైతులకు కూడా ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇస్తామని ప్రకటించడం శుభపరిణామంగానే చూడాలి. మే నెల నుంచి మే నెల నుంచి... వచ్చే ఏడాది పాఠశాలలు ప్రారంభం కాగానే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి తల్లికి వందనం పథకాన్ని ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత వైసీపీ ప్రభుత్వంలో అమ్మవొడి పథకం కింద తల్లి ఖాతాలోనే నిధులను జమ చేసేవారు. అయితే చంద్రబాబు నాయుడు తన ఎన్నికల ప్రచారంలో భాగంగా తల్లికి వందనం పేరిట ప్రతి విద్యార్థికి పదిహేను వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారు. ఇంట్లో ఎంత మంది విద్యార్థులున్నా వారికి ఈ పథకం వస్తుందని కూడా చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో పదే పదే చెప్పారు. గత ప్రభుత్వం మాత్రం అమ్మఒడి ఇంటికి ఒక్కరికే ఈ పథకాన్ని అందించింది.. దీంతో పాఠశాలలు జూన్ నెల నుంచి ప్రారంభం కానున్నాయి. మే నెల నుంచి తల్లికి వందనం కింద నిధులు జమ చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం ప్రతి వాళ్లు రేషన్ కార్డు లేదా ఆధార్ కార్డు ఉండాల్సి ఉంటుంది. చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పడంతో ఇప్పటికే దీనిపై అధికారులు కసరత్తులు ప్రారంభించారు. హాజరు శాతం కూడా 75 శాతం పైన ఉంటేనే గత ప్రభుత్వం అమ్మఒడి పథకం నిధులు విడుదల చేసేది. దానిని ఈ ప్రభుత్వం అలాగే కొనసాగించే వీలుంది. దీంతో పాటు దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న వారికే ఈ పథకం వర్తింప చేయనున్నారు. తెలుపు రంగు రేషన్ కార్డు తప్పనిసరి. కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి ఉన్నా ఈ పథకం వర్తించదని అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. అయితే త్వరలోనే దీనికి సంబంధించి విధివిధానాలను ప్రభుత్వం ప్రకటించనుంది

## అలా మాట్లాడినందుకే ఒక వ్యక్తి జైల్లో లబోదిబోమంటున్నాడు: మంత్రి నాదెండ్ల

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికల్లో విజయం సాధించాక జరుగుతున్న తొలి ఆవిర్భావ సభ కావడంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన, పవన్ ను దూషించిన వారి గురించి ప్రస్తావించారు. పవన్ వంటి నేతలను తిడితే హీరోలు కాదు జీరోలు అవుతారని స్పష్టం చేశారు. "పవన్ కళ్యాణ్ గారిని వ్యక్తిగతంగా దూషించడం అందరికీ ఫ్యాషన్ అయిపోయింది. ఎమ్మెల్సీగా వ్యవహరిస్తున్న వ్యక్తి ఏ విధంగా మాట్లాడారో మనం చూశాం. నోరుందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు. ఇలా మాట్లాడినందుకే ఒక వ్యక్తి జైల్లో కూర్చొని లబోదిబోమంటున్నాడు. ప్రభుత్వం మారినా కొందరు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు... వారిని వదిలిపెట్టం, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసే వారిపై బురద జల్లాలని చూస్తే దిగజారిపోతారు. పార్టీ, నాయకుడిని కించపరిచేలా ఎవరూ మాట్లాడినా జనసైనికులు, వీర మహిళలు కచ్చితంగా ఖండించాలి. అయితే దానికి సరైన పద్ధతి ఎన్నుకోవాలి" అని నాదెండ్ల వివరించారు.

## పోసాని కృష్ణమురళికి తీవ్ర అస్వస్థత

-మొదటిపేజీ తరువాయి

ఇబ్బందిపడుతున్నారు.

పోసాని తీవ్రమైన గ్యాస్టిక్ సమస్యతో బాధపడుతున్నారు. అబ్డామిన్ హెర్నియా సర్జరీలో ఇన్‌ఫెక్షన్ వల్ల పోసానికి తీవ్రమైన సమస్య ఉంది. హెర్నియా సర్జరీ తర్వాత నెలరోజులు ఆస్పత్రిలోనే పోసాని చికిత్స తీసుకున్నారు తీవ్రమైన వెన్నునొప్పితో మూడుసార్లు వోకల్ కార్డు సర్జరీ జరిగింది.కొద్ది రోజుల క్రితం పోసానికి గుండెకు సంబంధించిన చికిత్స జరగగా, హార్ట్ సర్జరీ చేసిన స్టంట్ వేశారు వైద్యులు. హార్ట్ సర్జరీ తర్వాత ఛాతిలో నొప్పితో బాధపడుతున్నారు పోసాని కాగా, పోసాని కృష్ణ మురళికి అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించారు. గురువారం రాత్రి 9 గంటలకు పోలీసులు కృష్ణ మురళిని మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచారు. పదేళ్ల క్రితం నంది అవార్డును తిరస్కరిస్తూ పోసాని చేసిన వ్యాఖ్యలపై స్థానిక జనసేన నేత ఫిర్యాదు మేరకు ఆయనపై అక్రమ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో పోసాని తరఫున మాజీ ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి(%ళాశీఅఖుజశీశ్రీబ ూబఎష్ఘుఎఘుతీ =వ.ఎ.ఎ%) వాదనలు వినిపించారు. పోలీసులు నమోదు చేసిన సెక్షన్లను ప్రస్తావిస్తూ, ఈ సెక్షన్లు ఆయనకు వర్తించవని వివరించారు. సంబంధం లేని సెక్షన్లతో పాటు అనవసర సెక్షన్లు పెట్టారని వాదించారు. ప్రభుత్వ న్యాయవాదులు కూడా ఈ కేసుకు సంబంధించి తమ వాదనలు వినిపించారు. దాదాపు 9.30 గంటలకు ప్రారంభమైన వాదనలు తెల్లవారుజాము వరకు కొనసాగాయి. ఇరుపక్షాల వాదనలు ఆలకించిన మెజిస్ట్రేట్ సాయితేజ్.. తెల్లవారుజామున పోసానికి 14 రోజుల రిమాండును విధించారు. అనంతరం పోసానిని రైల్వేకోడూరు సీఐ పి.వెంకటేశ్వర్లు, ఓబులవారిపల్లి ఎస్ఐ పి.మహేష్‌నాయుడులు తమ సిబ్బందితో ఉదయం 7.52 గంటలకు నేరుగా రాజంపేట సబ్ జైలు వద్దకు తీసుకొచ్చారు.

## గుంటూరు, కృష్ణా... ఇప్పుడు చిత్తూరు

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ లో వరస అరెస్ట్ లు వైసీపీ నేతలను భయపెడుతున్నాయి. ఇప్పటికే అనేక మంది అరెస్టయ్యారు. కొందరు జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చారు. మరికొందరు ఇంకా జైలులోనే రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. ఇప్పటికే మాచర్లమాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ లు జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చారు. తర్వాత కొన్ని రోజుల క్రితం గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. తాజాగా సినీ నటుడు పోసాని కృష్ణమురళికి రైల్వే కోడూరు కోర్టు పథ్నాలుగు రోజులు రిమాండ్ విధించింది. దీంతో పోసాని తర్వాత ఎవరు అరెస్ట్ అవుతారన్న దానిపై వైసీపీలో జోరుగా చర్చ జరుగుతుంది.ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన నాటి నుంచి టీడీపీ, జనసేన క్యాడర్ నుంచి ఒకటే డిమాండ్ వినపడుతుంది. తమ అధినేతలను,వారి కుటుంబాలను కించపర్చే విధంగా మాట్లాడిన వారిని ఇంకా ఎందుకు లోపలెయ్యలేదంటూ తెలుగు తమ్ముళ్లు ఆవేశంగా ప్రశ్నిస్తున్నారు. అయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని చంద్రబాబు చెబుతూ వస్తున్నారు. కానీ తొమ్మిది నెలలవుతున్నా తమ అధినేతలను, కుటుంబ సభ్యలను కించపర్చిన వారిని అరెస్ట్ చేయకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అరెస్ట్ చేయాలంటూ నిలదీస్తున్నారు. నిజంగా ఇది అధికారంలో ఉన్న నేతలపై కొంత ఒత్తిడి పెరిగిందనే చెప్పాలి. కానీ ఇప్పుడు పోసాని తర్వాత ఎవరు అరెస్ట్ అవుతారన్న దానిపై పెద్దయెత్తున ఊహాగానాలు చెలరేగుతున్నాయి. మాజీ మంత్రి కొడాలి నాని ఇందులో ఫస్ట్ ప్లేస్ లో ఉన్నారని చెబుతున్నప్పటికీ, ఈసారి మాత్రం చిత్తూరు జిల్లాకు చెందిన ఒక నేతను అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. అనంతపురం జిల్లాకు చెందిన హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మార్చి 5వ తేదీన విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే గోరంట్ల మాధవ్ కంటే ముందుగా రెడ్డి సామాజికవర్గం నేత ఒకరిని అరెస్ట్ చేసే అవకాశముందని టీడీపీ క్యాడర్ పెద్దయెత్తున చర్చ జరుగుతుంది.ఇప్పటికే సదరు నేతపై అనేక కేసులు నమోదయి ఉండటంతో పాటు అనేక అక్రమాలు గత ప్రభుత్వ హయాంలో జరిగాయన్న నిర్ధారణకు రావడంతో త్వరలోనే అరెస్ట్ కు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. అదే జరిగితే వైసీపీలో ఒక కుదుపు కుదిపినట్లే అవుతుంది. ఎందుకంటే బడా నేతను అరెస్ట్ చేయడంతో టీడీపీ నేతలతో సుదీర్ఘకాలం వైరం ఉన్న ఆ నేత పనిపట్టాలని చిత్తూరు జిల్లా టీడీపీ నేతలు కూడా పట్టుబడుతున్నారు. దీంతో త్వరలోనే ఆ నేతను అరెస్ట్ చేసే అవకాశముంది. ప్రస్తుతం కృష్ణా, గుంటూరు జిల్లాలకే పరిమితమయిన అరెస్ట్ ల పర్వం చిత్తూరు జిల్లాకు పాకే అవకాశముందని తేలడంతో ఫ్యాన్ పార్టీలో కొంత అలజడి రేగిందనే చెప్పాలి. మొత్తం మీద వరస అరెస్ట్ లతో వైసీపీ నేతలు భయపడిపోతున్నారు.

## నిధుల లేకుండానే నిర్మాణం

**విజయవాడ :** అసంబద్ధ రాష్ట్ర విభజన కారణంగా రాజధానిని కోల్పోయిన ఆంధ్రప్రదేశ్ తమకంటూ అమరావతిని ప్రజా రాజధానిగా ఏర్పాటు చేసుకుందన్నారు పయ్యావుల కేశవ్. దీనికి ఆనాడు ఆమోదం తెలిపి.. అధికారంలోకి రాగానే మాట మార్చారని వైసీపీపై విమర్శలు చేశారు. మాట మార్చడమే కాకుండా.. అమరావతి విధ్వంసానికి కూడా నడుం బిగించారని ధ్వజమెత్తారు. నాటి ప్రభుత్వ అరాచక విధానాలపై అమరావతి రైతులు పోరుబాట పట్టి తమను తాము కాపాడుకుంటూ రాజధానిని కూడా కాపాడుకున్నారని కితాబు ఇచ్చారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా. రాజధాని పనులు పెద్ద ఎత్తున చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని పయ్యావుల ప్రకటించారు. రాజధాని అనేది ఓ ప్రాంతం కోసం కాదు... రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేసే గ్రోత్ ఇంజిన్‌గా అమరావతిని తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు.మహారాష్ట్ర అభివృద్ధికి ముంబై ఎంత కీలకమో, తెలంగాణ వృద్ధికి హైదరాబాద్ ఎంత ముఖ్యమో, మనరాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడానికి అమరావతి నిర్మాణం అంతే అవసరమన్నారు పయ్యావుల. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ప్రపంచ స్థాయి మౌలిక నదుపాయాలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా అమరావతిని ముంబై, హైదరాబాద్‌తో నరితూగే ఆర్థిక శక్తిగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ చేసిన కామెంట్స్ గుర్తు చేశారు. రాజధాని నిర్మాణం కోసం అంత డబ్బులు ఇవ్వలేం... కాబట్టే మూడు రాజధానుల ఏర్పాటు అన్నారన్ని తెలిపారు. రాజధాని వనుల నిర్మాణం కోసం బడ్జెట్ నుంచి ఒక్క రూపాయి కూడా కేటాయించడం లేదని వివరించారు.కానీ రాజధాని పనులు ప్రారంభం కాబోతున్నాయని వెల్లడించారు. ముఖ్యమంత్రి చెప్పిన విధంగా అమరావతి సెల్ఫ్ సస్టైనబుల్ ప్రాజెక్టు అని మరోసారి పునరుద్ఘాటించారు. తనకు తానే ఆర్థిక వనరులు సంపాదించుకునే ప్రాజెక్టు అమరావతి అని పేర్కొన్నారు. అది నిజమని ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంక్, హడ్కో వంటి ఆర్థిక సంస్థల సహకారంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమరావతికి నిధులు నమకూర్చే ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. దీనితో రాష్ట్ర బడ్జెట్ సహాయం లేకుండానే స్వీయ పెట్టుబడి వనరులు కలిగిన రాజధాని నగర ప్రాజెక్టుగా 'అమరావతి' మారిందన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## కేంద్రం తోడ్పాటుతో చంద్రబాబు కృషితో అద్దంకి నియోజకవర్గానికి నిధులు మంజూరు

### మంత్రి గొట్టిపాటి రవికుమార్

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 1)**

గ్రామాలకు రక్షిత తాగునీటి సరఫరాకు ప్లాంట్ల నిర్మాణం, పైపు లైన్లు, ఇంటింటికీ కుళాయిలు సమకూర్చడం వంటి పనుల నిమిత్తం అద్దంకి నియోజకవర్గానికి జలజీవన్ 57.47 కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 8నెలల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, (తరువాయి 4లో...)

# జనసేన గూటికి తాటిపర్తి ?

## బాలినేనితో ముగిసిన మంతనాలు
## ఇప్పటికే ముఖ్య నేతలతో సమాలోచనాలు
## జనసేన ప్లీనరీలోనే అధినేతను కలిసే అవకాశం

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం డివిజన్ ఇన్‌ఛార్జి, మార్చి 1)**

యర్రగొండపాలెం ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ జనసేన గూటికి చేరనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. రాష్ట్రంలో వైసీపీ తీవ్ర పరాభవానికి గురైన నేపథ్యంలోనూ 11 మంది ఎమ్మెల్యేలు గెలిచి గట్టున పడ్డారు. వారిలో తాటిపర్తి చంద్రశేఖర్ ఒకరు. రెండో పులివెందులగా చెప్పుకునే యర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు పై విజయం సాధించారు.

ఈ క్రమంలోనే మంచి వక్తగా పేరొందిన తాటిపర్తి చంద్రశేఖర్‌ను వైసీపీ అధిష్టానం కూడా రాష్ట్ర అధికార ప్రతినిధి బాధ్యతలు అప్పగించింది. అయినప్పటికీ తనకు ఎమ్మెల్యే సీటు ఇప్పించిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డి మాట జవదాటకుండా ఆయన మాటే వేదంగా నడుస్తూ వచ్చారు. అయితే మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో ఒంగోలులో బాలినేని ఓటమి చెందడం ఒకింత ఆయన తీవ్ర అసహనానికి గురికావడం, దీనంతటికీ కారణం అధిష్టానమేనని అధిష్టానం పై అలగడం, ఆ పై జరిగిన చర్చలు విఫలం కావడం, ఏకంగా జనసేన పార్టీ తీర్థం పుచ్చుకోవడం చకచకా జరిగిపోయాయి. ఈ క్రమంలో రాజకీయంగా ఎమ్మెల్యే సీటు ఇప్పించిన బాలినేని బాటలోనే నడవాలని తాటపర్తి నిర్ణయించుకున్నట్లు సమాచారం. అయితే అధినేత జగన్ చూపించిన ఆప్యాయత, ప్రధాన్యతను గుర్తించిన తాటిపర్తి చంద్రశేఖర్ మొదట్లో పార్టీ మారడానికి ఒకడుగు వెనక్కు వేశారు.

**ప్రోటోకాల్ జీర్ణించుకోలేక.....**

తాను కోట్లు ఖర్చు పెట్టి యర్రగొండపాలెం నుంచి ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ తనకు ప్రోటోకాల్ లేకపోవడం, ఓడిన వారిని అందలమెక్కించి అన్నింటిలో ప్రధమ స్థానం కల్పించడం ఆయన జీర్ణించుకోలేకపోయారు. తనను నమ్మి తన కోసం ఎన్నికల్లో కష్టపడి పని చేసిన నాయకులు, కార్యకర్తలకు కనీసం చిన్న పని కూడా చేయలేక పోతున్నానని నిత్యం మదనపడుతున్నారు. ఈ క్రమంలో తన వెంట నడిచిన వారికి పనులు చేయాలన్నా, నియోజకవర్గంలో మకుటం లేని మహరాజులా వెలగాలన్నా పార్టీ మార్పే ఏకైక లక్ష్యమని ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలోనే యర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ముఖ్య నాయకులను హైదరాబాద్, విజయవాడ, ఒంగోలు పిలిపించుకుని మూడు పర్యాయాలు సమాలోచనట్లు జరిపినట్లు తెలిసింది. కాగా నాయకులు కూడా సురేష్ ఎమ్మెల్యేగా గెలిచిన మంత్రిగా పని చేసినప్పటికీ తమకు ఒరిగిందేమీ లేదని, అప్పులే మిగిలాయని, ఇదే పరిస్థితి ఈ నాలుగేళ్ళు కూడా జరిగితే రాజకీయాలకు, గ్రామాలకు దూరం కావాల్సి వస్తుందని ఖరాఖండిగా తెలిపినట్లు తెలిసింది. దీపం ఉండగానే ఇళ్ళు చక్కదిద్దుకనే చందంగా బాలినేని బాటలో నడిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు మనం కూడా గ్రామాలను అభివృద్ధి చేసుకుందామంటూ ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.. ఈ క్రమంలోనే రాజకీయంగా మీరు ఏ నిర్ణయం తీసుకున్నా మీ వెంటే ఉంటామంటూ 90 శాతం మంది నాయకులు తేల్చిచెప్పినట్లు తెలిసింది.

**బాలినేనితో సమాలోచనలు....**

యర్రగొండపాలెం నియోజకవర్గంలోని నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్న పిదప ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ బెంగుళూరులో మాజీ మంత్రి, జనసేన నేత బాలినేని శ్రీనివాసరెడ్డితో మంతనాలు జరిపారు. తాను కూడా మీ వెంటే నడుస్తానని, మీ మాటే నాకు వేదం అంటూ చెప్పినట్లు తెలిసింది. దీంతో బాలినేని ఈ విషయాన్ని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ కన్వీనర్ నాదెండ్ల మనోహర్‌తో సంప్రదింపులు జరిపిన అనంతరం అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిసింది. యర్రగొండపాలెం నియోజకవర్గంలో 90 శాతం మంది వైసీపీ ప్రజాప్రతినిధులే ఉన్నారని, వారందరినీ జనసేన గూటికి తెచ్చే బాధ్యత మాది అని, అలాగే టీడీపీలో అసమ్మతి వర్గాన్ని సైతం తమ వెంట తెచ్చుకునేందుకు సిద్ధమని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్ళారు. అందుకు అంగీకరించిన పవన్ కళ్యాణ్ ఆరమైనా, భారమైనా బాలినేనిదే భారం అంటూ ఆయన భుజస్కంధాలపై వేసినట్లు విశ్వసనీయ సమాచారం.

**ప్లీనరీలోనే కండువ మార్పు....**పిఠాపురంలో ఈ నెల 14న జరగనున్న జనసేన పార్టీ రాష్ట్ర స్థాయి మొదటి ప్లీనరీలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌ను జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో కలపనున్నట్లు, వీలైతే ఆ ప్లీనరీలోనే పార్టీ కండువా కప్పి జనసేనలోకి ఆహ్వానించేలా రాజకీయ సమీకరణాలు వేగంగా సాగుతు న్నాయి. ఈ విషయం నియోజకవర్గంలో దావాలంగా వ్యాపించడంతో టీడీపీ ఉలిక్కిపడ్డట్టు కనిపిస్తుంది. ఈ క్రమంలోనే శనివారం హుటాహుటిన పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల్లో వైసీపీ ఎంపిపిలుగా ఉన్న కందుల వెంకటయ్య, గొట్టిపాటి రిబ్కాలను టీడీపీలోకి చేర్చుకుని కండువా కప్పినట్లు పలువురు భావిస్తున్నారు. ఏది ఏమైనా ఛీదరించిన వారి చేతనే శభాష్ అనిపించుకునేలా కార్యాచరణ రూపొందించుకుని శభాష్ అనిపించుకునేందుకు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ జనసేన పార్టీలో చేరేందుకు వేగంగా పావులు కదుపుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ వ్యవహారం పై పూర్తి క్లారిటీ రావాలంటే మరి కొద్ది రోజులు వేచి చూడాల్సిందే...!



(28.02.2019)




(28.02.2025)



## అన్ని పథకాలు అమలు చేస్తాం

### ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 1)**

కూటమి ప్రభుత్వం అన్ని పథకాలను దశల వారీగా అమలు చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను శనివారం వెలిగండ్ల, హనుమంతునిపాడు మండలాల్లో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలనాదక్షుడైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింపజేస్తారన్నారు. ఒక్క సారిగా పింఛన్ రూ.4 వేలు పెంచి ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్ ఇస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల మద్ధతుగా నిలవాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేయడం ఖాయమన్నారు. కనిగిరి నియోజకవర్గంలో గత వైసీపీ పాలనలో అభివృద్ధి 20 ఏళ్ళు వెనక్కుపోయిందన్నారు. కనిగిరి నియోజకవర్గంలో అభివృద్ధి 4

## శివయ్య లీల....

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 1)**

యాధృశ్చికమో ఏమో మరి దాదాపు ఆరు సంవత్సరాల క్రితం పొదిలి శ్రీ నిర్మమహేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించిన కోనేరు వద్ద అప్పటి జడ్పీటిసి వి సాయి రాజేశ్వరరావు 28.02.2019 జడ్పీ నిధులతో డీప్ బోరు వేయించి మోటారు బిగించారు. మార్చి 1వ తేదీన నీటిని బయటకు వదిలారు. ఆ నాటి ప్రభుత్వం ఆ బోరును వినియోగించుకున్న దాఖలాలు లేవు....కోనేటిని కూడా పట్టించుకోలేదు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచనల మేరకు ఆలయ అభివృద్ధిలో భాగంగా తొలి సారిగా కోనేరును శుభ్రం చేయించారు. ఈ కోనేరులో తెప్పోత్సవం నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే మరలా ఆరు సంవత్సరాల తరువాత 28.02.2025న మోటారు బిగించి మార్చి 1వ తేదీన నీటిని కోనేటిలోకి వదిలారు. ఒకే తేదీలో నీటి విడుదలకు ఆ శివయ్య పూనుకున్నాడని పట్టణ ప్రజలు చెబుతున్నారు. ఏది ఏమైనా శివయ్య లీలలే వేరయా అంటూ అందరూ మాట్లాడుకోవడం విశేషం...

## తెప్పోత్సవానికి సర్వం సిద్ధం

### యుద్ధప్రాతిపదకిన కొనేటికి నీటి నింపే కార్యక్రమం
### దగ్గరుండి పర్యవేక్షిస్తున్న టిడిపి నాయకులు,అధికారులు

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 1)**

పొదిలి పట్టణంలో మొట్ట మొదటి సారిగా శ్రీ నిర్మమహేశ్వరస్వామి తెప్పొత్సవం కార్యక్రమానికి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాలతో ఆలయ ఈఓ నర్రా నారాయణరెడ్డి, నూతన ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, ఇతర టీడీపీ నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు శ్రీకారం చుట్టారు. ఎన్నో సంవత్సరాలుగా మరుగున పడిపోయి చిల్లచెట్లతో, చెత్త చెదారంతో నిండి పోయిన కోనేరుకు ఈ ఏడాది శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా తెప్పొత్సవం నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా శనివారం టీడీపీ నాయకులు, దేవదాయ శాఖ అధికారులు, స్వామివారి సేవకులు దగ్గరుండి కొనేరును పూర్తిగా శుభ్రం చేయించి నీటిని నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ నీటిని నింపే కార్యక్రమాన్ని శివాలయం ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకట రామయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్‌లు బోరుకు మోటారు బిగించి స్విచ్ ఆన్ చేసి నీటిని వదిలారు. ఈ తెప్పోత్సవం కార్యక్రమం పొదిలి పట్టణానికి నూతన శోభను సంతరించుకోవడం ఖాయమని మండల ప్రజలు, భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం సాయంత్రానికి పూర్తి స్థాయిలో కోనేటి పనులను పూర్తి చేసేలా అధికారులు, టీడీపీ నాయకులు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాదాలవారిపాలెం సొసైటీ ఛైర్మన్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సామి రాజా, చెంచు నారాయణ, మాచర్ల, ఆలయ పూజారి, తదితరులు పాల్గొన్నారు.







# అన్ని పథకాలు అమలు చేస్తాం

పరుగులు పట్టిస్తున్నామని, కొన్నేళ్ళుగా అమలుకు నోచుకోని పనులన్నింటినీ చేసి చూపిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కీలం ఇంద్రభూపాల్‌రెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, వెంకటరెడ్డి, దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, గోన ప్రతాప్, బర్నాబస్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం తోడ్పాటుతో చంద్రబాబు కృషితో అద్దంకి నియోజకవర్గానికి నిధులు మంజూరు

ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పల్లెల దాహార్తి తీర్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని రూ. 14 లక్షల కోట్ల అప్పుల్లో ముంచినా పేదలకు మంచినీళ్లిచ్చే ప్రాజెక్టులకు మ్యాచింగ్ గ్రాంట్లు కూడా విడుదల చేయలేక పోయారని అప్పులు, అక్రమాలు, ప్రజలకు తిప్పలు తప్ప మరో ఊసులేకుండా సాగిన వైకాపా అయిదేళ్ల పాలనలో జగన్ చివరకు జల్ జీవన్ మిషన్ జీవం కూడా తీసేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రభుత్వంలో ఏ సమస్యా లేనందున త్వరలోనే జల్‌జీవన్ మిషన్ లక్ష్యాలు చేరు కుంటామని, పల్లె పండుగలో చేపట్టిన అన్ని కార్యక్రమాల ద్వారా గ్రామాల రూపురేఖలు మార్చుతామని మంత్రి పేర్కొన్నారు.

# వెలిగొండకు నిధులు పెంచాలి

## సిపిఐ పొదిలి మండల కార్యదర్శి కె వెంకట రత్నం




(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 1)
కూటమి ప్రభుత్వం తొలి పూర్తిస్తాయి బడ్జట్‌ను రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెలు ఘనం-కేటాంపులు సంకుచితం అన్న చందంగా ఉందని సిపిఐ పొదిలి మండల సెక్రటరీ కె. వెంకట రత్నం అన్నారు. ప్రాధాన్యతా రంగాలకు కేటాయింపులు తక్కువ ఉన్నాయని పేర్కొన్నారు. నీటి పారుదల రంగానికి 18,019కోట్లు అంకె పెద్దదిగానే కనపడుతుంది. వెలిగొండ ప్రజెక్ట్ కు 359కోట్లు, ఆర్,ఆర్ ప్యాకేజికి 116 కోట్లు కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 4 పారిశ్రామిక వాడల అభివృద్ధి చేస్తామని అందులో దొనకొండకు కూడా స్థానం కల్పించడం ఆశ కల్పించినప్పటికీ ఆచరణ అనుమానమే. ఆర్థిక శాస్త్రవేత్తలు, మేధాలు చెప్పిన కొటేషన్‌లతో మాటల గారడి చేసినప్పటికి ప్రజలకు అర్థం కాదని కూటమి నేతలు భావిస్తే తెగిన గుణపాఠం చవిచూడక తప్పదని హెచ్చరిస్తున్నాం. తక్షణ బడ్జట్ను పునః సమీక్ష చేసి వెలిగొండ ప్రాజక్టు నిధులు పెంచే విధంగా జిల్లాలోని ప్రజాప్రతినిధులు కృషి చేయాలి. లేని పక్షంలో జిల్లా ప్రజల ఆగ్రహం చవి చూడాల్సి వస్తోందన్నారు.

# కళ్యాణం కమనీయం

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం

పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు,
ఆలయ వద్ద అన్నదాన కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట, మార్చి 1)
మహాశివరాత్రి పర్వదిన మహోత్సవంలో భాగంగా సూళ్లూరుపేట మండలం మంగా నెల్లూరు శివాలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఆలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. 7 గంటల నుండి 9 వ్యవధిలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కళ్యాణ మహోత్సవం అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.

# నుడా ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధికి కృషి చేయండి



జిల్లా కలెక్టర్ ఆనంద్
ప్రజలకు అందుబాటు ధరలలో ఇంటి స్థలాలు
నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి
ఐ లవ్ యు నెల్లూరు బోర్డులు ఏర్పాటు చేయాలని వినతి
నుడా అథారిటీ సమావేశంలో
21 అజెండా అంశాలకు ఆమోదం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 1)
నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ (నుడా) ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ నుడా అధికారులకు సూచించారు. శనివారం నెల్లూరు నగరంలోని వేదాయపాలెం గాంధీనగర్‌లోని నుడా కార్యాలయంలో నుడా అథారిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆనంద్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నుడా వైస్ చైర్మన్ సూర్యతేజ, నుడా అథారిటీ సభ్యులు హాజరయ్యారు. తొలుత 21 అజెండా అంశాలను కమిటీ ఆమోదం కోసం నుడా జూనియర్ అకౌంట్ ఆఫీసర్ సురేష్ చదివి వినిపించారు. నుడా కార్యకలాపాల కోసం సిబ్బంది నియామకం, లేఅవుట్ల అభివృద్ధి, బడ్జెట్ కేటాయింపులు అజెండాలో ప్రధాన అంశాలుగా పొందుపరిచారు. అజెండాలోని అంశాలవారీగా సభ్యుల సమక్షంలో కలెక్టర్ సమీక్షించి ఆమోదించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నెల్లూరు నగర అభివృద్ధితో పాటు నుడా పరిధిలోని ప్రాంతాల్లో మంచి లేఅవుట్లు వేసి ప్రజలకు తక్కువ ధరకు ఇంటిస్థలాలు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఒక ప్రత్యేక కార్యాచారణతో పనిచేయాలని పిలుపునిచ్చారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగరంతో పాటు జిల్లాలోని పలు పట్టణాలు, పంచాయతీల్లో అన్ని అనుమతులతో ఎంఐజి లేఅవుట్లు, నుడా ఆధ్వర్యంలో లేఅవుట్లు వేసి తక్కువ ధరకు ఇంటి స్థలాలను ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. అనుమతులు లేని లేఅవుట్లలో ప్లాట్లు కొనవద్దని ప్రజలకు సూచించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి లేఅవుట్లు వేస్తున్న నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఆ భూమిని నుడా స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించారు. మన నెల్లూరు ప్రత్యేకతను చాటేలా ఐ లవ్ యు నెల్లూరు సెల్ఫీ బోర్డులను కలెక్టరు కార్యాలయంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు వద్ద ఏర్పాటు చేయాలని విన్నవించారు. అలాగే నగరంలోని షాపింగ్ కాంప్లెక్స్‌లు, దుకాణాలు, పాఠశాలలు, కళాశాలల వద్ద ఐ లవ్ యు నెల్లూరు సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఆ నియోజకవర్గాల పేరుతో సెల్ఫీ పాయింట్లను అందంగా ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో నగరంలోని ఇనుగాలమ్మ గుడి సమీపంలో ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డు వద్ద తాను ఏర్పాటుచేసిన ఐలవ్‌యు నెల్లూరు సెల్ఫీ పాయింట్ చాలా



అందంగా ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. అదే తరహాలో మంచి ప్రదేశంలో ఇప్పుడు ఏర్పాటుచేస్తామన్నారు. వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ మాట్లాడుతూ 11మంది నుడా అథారిటీ సభ్యుల ఆధ్వర్యంలో నుడా అథారిటీ సమావేశం నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు. కొత్త లేఅవుట్ల ఏర్పాటు, నుడా అభివృద్ధి కార్యక్రమాలు, నుడా బడ్జెట్‌కు కమిటీ ఆమోదం తెలిపినట్లు వైస్ చైర్మన్ చెప్పారు. నుడా ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తూ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, ఆర్ అండ్ బి ఎస్‌ఈలు దేశ్‌నాయక్, గంగాధర్, పరిశ్రమల శాఖ జిఎం ప్రసాద్, ఆర్డీవో వంశీకృష్ణ, ముఖ్య ప్రణాళికాధికారి కె హిమబిందు, నుడా సెక్రటరీ పెంచలరెడ్డి, ప్రణాళికాధికారి ఎం హిమబిందు, అకౌంట్స్ ఆఫీసర్ హేమలత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఈశ్వర్‌రాజు, డిటి దానియేలు, నుడా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీని వీడి టిడిపిలో చేరిన ఎంపీపీలు

యర్రగొండపాలెం ఇంచార్జ్
గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో చేరిక
పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించిన ఎరిక్షన్ బాబు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, మార్చి 1)
యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పుల్లలచెరువు మండల ఎంపీపీ కందుల వెంకటయ్య మరియు త్రిపురాంతకం మండల గొట్టేముక్కుల రిబ్కా వారి అనుచరులు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు వారిని పార్టీ కండువా వేసి టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎర్రగొండపాలెం పుల్లలచెరువు త్రిపురాంతకం మండల పార్టీ అధ్యక్షులు చేకూరి సుబ్బయ్య, పయ్యావుల ప్రసాద్, మేకల వలయరాజు, సీనియర్ నాయకులు శనగ నారాయణరెడ్డి, కాకర్ల కోటయ్య, రెంటపల్లి సుబ్బారెడ్డి, ఎంపీటీసీ వెంగయ్య, త్రిపురాంతకం తెలుగుదేశం పార్టీ నాయకులు దేవినేని చలమయ్య, శ్రీనివాసరెడ్డి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆశలను అడియాశలు చేసిన బడ్జెట్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 1)
ఆధ్వర్యంలో ఏబీవీపీ కార్యాల యంలో పత్రికా విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కన్వీనర్ గాజులపల్లి అంకిరెడ్డి మాట్లాడుతూ 2025-26 వార్షిక బడ్జెట్లో విద్యా రంగానికి కేవలం 10.64% మాత్రమే కేటాయించడం చూస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విద్యారంగంపై ఎంత మాత్రం ధ్యాస ఉందో అర్థమవుతుంది. మొత్తం 3.22,359 కోట్లకు గాను విద్యా శాఖకు కేవలం 34,312 కోట్లు మాత్రమే కేటాయించడాన్ని ఎబివిపి తీవ్రంగా ఖండిస్తుంది. అదేవిధంగా ఉన్నత విద్యకు కూడా కేవలం 2506 కోట్ల కేటాయిస్తే అందులో కనీసం విశ్వవిద్యాలయాల్లో జీతాలు, పెన్షన్లకు కూడా సరిపోనటువంటి బడ్జెట్‌ను ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. పాఠశాల విద్యాశాఖకు 31,806కోట్లు మాత్రమే కేటాయించడం ప్రభుత్వం విద్యారంగాన్ని మృతువు అంచున ఉంచినట్టుగానే తెలుస్తుంది. బడ్జెట్‌లో కనీసం 15% అయినా విద్యాశాఖకు కేటాయించకుండా విద్యారంగాన్ని పురుద్ధరిస్తాం. విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడతాం. ఉన్నత విద్యలో రాష్ట్రాన్ని ఉన్నత శిఖరాలకు చేరుస్తునామని ప్రగల్భాలు పలికే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు మరో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి ఎబివిపి భావిస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామి ప్రకారం జీవో నంబర్ 77 గురించి ఉసే లేకపోవడం అనేది పేద విద్యార్థులకు పీజీ విద్యను దూరం చేయడమే. ప్రతి ఏడాది విద్యా శాఖకు కేటాయింపులు తగ్గిస్తూ వస్తే అంతర్జాతీయ ప్రమాణాలను ఎప్పుడు అందుకుంటుంది అనేది ప్రశ్నార్థకంగా మారింది. గత ప్రభుత్వం విచ్చలవిడి సంక్షేమంతో విద్యాశాఖకు మొండి చేయి చూపిస్తే ఈ కూటమి ప్రభుత్వం కూడా ఇదే బాటన పోవడం చూస్తుంటే ప్రభుత్వాలకు విద్యాశాఖపై ఎంత చిత్తశుద్ధి ఉందో కనబడుతుంది. ప్రభుత్వాలు అనవసరమైన సంక్షేమ పథకాలతో ఖజానాన్ని ఖర్చు పెట్టడానికి చూపించినటువంటి శ్రద్ధ పెట్టుబడిగా పెడుతున్నటువంటి విద్యాశాఖ పై మాత్రం మక్కువ చూపట్లేదు. ఇలాగే జరిగితే ఏబీవీపీ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి పిలుపునిచ్చి గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వాన్ని కూడా పట్టేలా విద్యార్థులను యువతను కదిలించి ఉద్యమ బాట పట్టేలా చేస్తామని ఎబివిపి హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమంలో సుదర్శన్‌రెడ్డి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలను గంగలో కలిపిన కూటమి సర్కార్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 1)
రాష్ట్ర బడ్జెట్ ఓ అంకెల గారడీ అని కూటమి సర్కార్ సూపర్ సిక్స్ పథకాలకు పంగనామం పెట్టారని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, ఏపిఐఐసి మాజీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి శనివారం ఓ ప్రకటనలో ధ్వజమెత్తారు. శుక్రవారం అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 - 2026 వార్షిక బడ్జెట్ అంతా మోసమన్నారు. చంద్రబాబు సర్కార్ మరోసారి తన మోసపూరిత నైజాన్ని చాటుకుందన్నారు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తామని చెప్తూనే బడ్జెట్‌లో కేటాయింపులు మాత్రం అరకొరగా చేశారన్నారు. ఈ రెండు పథకాలలోనూ భారీగా లబ్ధిదారులను కోత పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది ఆరోపించారు ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ల నుంచి 50 ఏళ్ల లోపు మహిళకు ప్రతి నెల రూ.15,000 ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైంది ప్రశ్నించారు దానికి బడ్జెట్ లో నిధులు ఎందుకు కేటాయించలేదన్నారు. ఆర్టీసీ బస్సు, డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణం ఇస్తామని ప్రగల్భాలు పలికిన చంద్రబాబు బడ్జెట్లో దానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని దీనితో లక్షలాది మంది మహిళలను బాబు ఎప్పటిలానే మోసం చేశారన్నారు. గత ఎన్నికల సమయంలో జగన్ కన్నా ఎక్కువ సంక్షేమ పథకాలు అందిస్తామని నమ్మించి ఓట్లుయించుకున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చివరకు మేనిఫెస్టోలో పెట్టిన హామీలనే అమలు చేయలేని దుస్థితికి వచ్చారన్నారు బాబు షూరిటీ మోసం గ్యారంటీ అని ఈ బడ్జెట్‌తో మరో మారు రుజువైందని అన్నారు. మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి వెలుగొండ ప్రాజెక్టుకు నిధుల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. గత బడ్జెట్లో రూ.399 కోట్లు కేటాయిస్తే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రూ.359 కోట్లు కేటాయించింది కేవలం నిర్వాసితులను తరలించడానికే రూ.800 కోట్లు ఖర్చువుతుంది ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ.2 వేల కోట్లు అవసరం. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మంత్రులు ప్రాజెక్టును సందర్శించి సమీక్షలు జరిపి కేవలం రూ.116 కోట్లు మాత్రమే బడ్జెట్ లో పెట్టారు వచ్చే జూన్,జూలై నెలలో నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా ప్రాజెక్టు పనులు ఏ విధంగా పూర్తవుతాయి అని ప్రశ్నించారు.

# లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయం

## న్యాయవాది డాక్టర్ నూకతోటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, మార్చి 1)
లోక్ అదాలత్ కోర్టు ద్వారా పేదలకు ఉచితంగా అందుతుందని న్యాయవాది, సామాజికవేత్త డాక్టర్ నూకతోటి రవికుమార్ పేర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. భారతి ఆదేశాల మేరకు ఇటీవల 15 రోజులపాటు మండలంలో దివ్యాంగ పిల్లల మీద ప్రత్యేక పరిశీలన చేశారు. ఆ సందర్భంగా ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్ శాఖల సమన్వయంతో లోక్ అదాలత్ ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ లీగల్ గ్రూప్ దృష్టిలోకి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టారు. మండలంలోని రుద్రవరం గ్రామంలో శృతి అనే విద్యార్థిని అనారోగ్యంతో ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్స్ రెండో సంవత్సరం పరీక్షను ఏడాదికాలంగా రాయలేకపోయింది. ఈ సమస్యను గుర్తించిన ఇంటిగ్రేటెడ్ లీగల్ గ్రూప్ సదరు కళాశాల యాజమాన్యంతో మాట్లాడి, మార్చి 7వ తేదీ నిర్వహించనున్న పరీక్షకు విద్యార్థిని హాజరయ్యేలా హాల్ టికెట్ అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాది రవికుమార్ మాట్లాడుతూ లోక్ అదాలత్ కోర్ట్ పానెల్ అడ్వకేట్‌గా, పారా లీగల్ వాలంటీర్ పి సతీష్‌తో కలిసి మండలంలోని 15 గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి అవగాహన సదస్సులు నిర్వహించి దివ్యాంగ పిల్లల సమస్యలు తెలుసుకున్నట్టు తెలిపారు. మండలంలో పదిమందికి పైగా దివ్యాంగ పిల్లలకు వీల్ చైర్లు అవసరమనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తించారు. అదేవిధంగా కుటుంబాలను కష్టంగా నెట్టుకు వస్తున్న పేద ఒంటరి తల్లులను అనేక మందిని గుర్తించినట్టు ఆయన తెలిపారు. విద్యార్థిని శృతికి హాల్ టికెట్ అందజేసిన కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ పి సతీష్, స్థానిక ఏఎన్ఎం సునీత, ఆశా వర్కర్ జయకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ ఐడి కార్డులు పంపిణీ చేసిన యారవ, పిడుగు



(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 1)
పామూరు పట్టణంలోని స్థానిక నెల్లూరు రోడ్డులోని మాలి టీ షాప్ వద్ద శనివారం కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు, వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ ఐడి కార్డులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సభ్యత్వం కలిగిన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం లభిస్తుందని తెలిపారు . ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని టిడిపి కార్యకర్తలకు వారు సూచించారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వం చేసుకోవడం అనేది మంచిది టిడిపి సభ్యత్వం చేసుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## విజయనగరం ఎంపీని కలిసిన జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి







(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 1)
విజయనగరం ఎంపీ కలి శెట్టి అప్పలనాయుడు మర్యాదపూర్వకంగా ఆకుపాటి ఆఫీస్ నందు శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు రాజకీయాల గురించి, జరుగుతున్న పరిణామాలు గురించి చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి సురేష్, పాతపాటి బ్రహ్మయ్య, ఇండ్ల నరసింహారావు, సుంకే వెంకటేశ్వర్లు, గాడి మాలకొండయ్య, కూడాల రవి, శ్రీకాంత్, మాధవ, దిండు మణిదీప్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పెన్షన్ పంపిణీ

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, మార్చి 1)
మండలంలోని పలు గ్రామాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు. వీర రాంపురం నందనవనం గ్రామాల్లో ఉదయం 7నుంచి ఇంటింటికి తిరిగి పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు సానికొమ్మ తిరుపతిరెడ్డి, ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు, సచివాలయం సిబ్బంది, మండల నాయకులు పాల్గొన్నారు.



# మహిళలు, చిన్నారుల రక్షణే భద్రతే ప్రధాన ధ్యేయం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 1)
అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2025 సందర్భంగా జిల్లాలోని పోలీస్ స్టేషన్లో మహిళలు, విద్యార్థినిలకు ఓపెన్ హౌస్ నిర్వహించారు ప్రకాశం జిల్లా పోలీసులు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఓపెన్ హౌస్ ను సందర్శించిన మహిళలు, విద్యార్థినిలకు పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్ లో జరుగు విధులు, మహిళా సహాయ కేంద్రం పట్ల అవగాహన, పోలీసులు పనితీరు, వాడే పరికరాలు, పలు రికార్డుల నిర్వహణ తదితర విషయాలపై వివరించారు. మహిళా చట్టాలు, ఫోక్సో ఆక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు, సైబర్ క్రైమ్స్‌పై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాలికలు తప్పనిసరిగా స్వీయ రక్షణ కలిగి ఉండాలని, ఎదుటివారి నుండి తమను తాము రక్షించుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. స్వీయ రక్షణ నైపుణ్యాలు, దృఢంగా మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని, అదేవిధంగా సైబర్ భద్రత నియమాలు గురించి ప్రస్తుతం మనం టెక్నాలజీ యుగంలో ఉన్నామని, స్మార్ట్ మొబైల్స్ ఎక్కువగా వాడవద్దని, మొబైల్ ఫోన్స్ ఎక్కువగా వాడటం వలన సైబర్ క్రైమ్ లాంటి నేరాలు, జరగడానికి అవకాశం ఉందని, అనాథరైస్డ్ యాప్స్ మరియు మొబైల్స్‌లో వచ్చే లింకులు సెలెక్ట్ చేయవద్దని తెలిపారు. జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి వచ్చిన బాలికలందరూ మంచిగా చదువుకొని సమాజానికి, దేశానికి, రాష్ట్రానికి ఉపయోగపడాలన్నారు. పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయం, సహకారాలు ఉంటాయని పోలీస్ అధికారులు తెలియజేశారు. మహిళలు, చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కోసం హెల్ప్ లైన్ నెంబర్లకు కాల్ చేసి పోలీసులు సాయం పొందాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098, ఉమెన్ హెల్ప్ లైన్ 181, పోలీస్ హెల్ప్ లైన్ 100/112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930, పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 9121102266 తెలిపారు.







# చంద్రబాబుకు రజకుల పై ఎందుకో కక్ష?

### బడ్జెట్లో ఉచిత విద్యుత్‌కు నిధులు కేటాయించకపోవడంపై రజక నేత జయరాం ఆగ్రహం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 1)
24 జీఓ ద్వారా లాండ్రీలకిచ్చే 150 యూనిట్లకు, 75 జీఓ ద్వారా దోభీఘాట్లకిచ్చే ఉచిత విద్యుత్ అవసరాలకు బడ్జెట్లో నిధులు కేటాయించని కూటమి ప్రభుత్వం రజకుల పట్ల వివక్ష చూపిస్తోందని రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాటికలపూడి జయరాం ఆగ్రహం వ్యక్తం చేశారు. రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పాటికలపూడి జయరాం శనివారం ఒంగోలులో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ, 2018, 2019 సంవత్సరాలలో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం రజక వృత్తిదారుల అవసరాలకు జారీచేసిన 24, 75 జీఓ లను తానే నేడు తుంగలో తొక్కిందన్నారు. లాండ్రీలకు 150 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇచ్చేందుకు 2019 ఫిబ్రవరి 15న 24వ నంబర్ జీఓ జారీ చేశారన్నారు. దోభీఘాట్లకు రైతులకు ఇచ్చినట్టుగానే ఉచిత విద్యుత్తు ఇవ్వాలని 2018 జూన్ 27న 75వ నంబర్ జీఓ జారీ చేశారన్నారు. ఈ రెండు జీఓలు అమలు కోసం, 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో మాత్రం కూటమి ప్రభుత్వం కేటాయింపులు చేయకపోవడం రజకులు ఆగ్రహంతో ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎస్వీ యూనివర్సిటీలో చదువుకునేందుకు తిరుపతి వచ్చినప్పటి నుండి రజకులను మభ్యపెడుతున్నారని, రజకులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా తెలుగుదేశం ప్రభుత్వం నెరవేర్చడం లేదన్నారు. ఆర్థిక భారం పడని హామీలు నెరవేర్చే అవకాశం ఉన్నా కూడా, చంద్రబాబు ప్రభుత్వం రజకులకు మేలు చేసేందుకు సిద్ధంగా లేదన్నారు. ఈనామ్ భూముల అన్యాక్రాంతంపై కూటమి ప్రభుత్వం మాట్లాడకపోవడం సిగ్గుచేటు అన్నారు. జగనన్న కాలనీలు, జగనన్న టౌన్షిప్లు పేరుతో సేకరించిన కమ్యూనిటీ స్థలాల్లో రజకుల వృత్తి అవసరాలకు ప్రత్యేక స్థలాలను కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై కొత్తగా పడే ఆర్థిక భారం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. రజకులపై చంద్రబాబుకు ఎందుకో కక్ష ఉందని, అందుకే 1983 నుండి తెలుగుదేశం పార్టీ ఓటు బ్యాంకు గా ఉన్న రజకుల సంక్షేమం కోసం నిర్మాణాత్మకమైన నిర్ణయాలు తీసుకోవడం లేదన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టుకు రూ.2 వేల కోట్లు కేటాయించాలి

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మార్చి 1)
పశ్చిమ ప్రకాశం ప్రాణదాత పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు కేటాయించాలని సీపీఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు బడ్జెట్లో కేటాయింపులు సక్రమంగా కేటాయించకుండా 309 కోట్లు మాత్రమే కేటాయించడాన్ని నిరసిస్తూ శనివారం యర్రగొండపాలెం పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ అంచనాలను సవరించి తక్షణమే 2 వేల కోట్ల రూపాయలను కేటాయించి సత్వరమే పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వము 25-26 వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టిన దానిలో పూలు సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు కేవలము 359 కోట్లు మాత్రమే కేటాయించారు. ఆర్,ఆర్ ప్యాకేజీకి 116 కోట్లు కేటాయించారు. ఈ కేటాయింపులు జిల్లా ప్రజానీకాన్ని మోసగించటమేనని ఆయన అన్నారు. ఈ విధంగా కేటాయిస్తే 15 సంవత్సరాలకు కూడా ప్రాజెక్టు పూర్తి కాదన్నారు. కావున బడ్జెట్‌ను పూర్ణ సమీక్షించి 2000 కోట్లు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టును పూర్తి చేసి పశ్చిమ ప్రకాశం ప్రజల అభీష్టాన్ని నెరవేర్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. అలా కాని పక్షంలో తీవ్రమైన ఉద్యమాలు చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె వి కృష్ణ గౌడ్ మండల కార్యదర్శి నక్క తిరుపతయ్య సిపిఐ నాయకులు షేక్ పీరా సాహెబ్ ఎస్ పిచ్చిరెడ్డి, ఎస్ కృష్ణారావు ఎస్కే అన్వర్ భాష ఎస్.కె జాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.





## పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్ ఆనంద్







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 1)
నెల్లూరు నగరంలోని న్యూమిలిటరీ కాలనీలో జిల్లా కలెక్టర్ ఆనంద్ ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా ఒకటో తేదీన ప్రతిష్టాత్మకంగా పేదలకు అందిస్తున్న పింఛన్ల పంపిణీలో భాగంగా శనివారం వేదాయపాలెం సమీపంలోని న్యూమిలిటరీ కాలనీలో లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి కలెక్టర్ ఆనంద్ పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు ఒకటోతేదీ ఉదయమే తమ ఇంటి వద్దకు అధికారులే వచ్చి పింఛన్లు అందించడంపై కలెక్టర్‌తో తమ సంతోషాన్ని పంచుకున్నారు. కలెక్టరు వెంట విఆర్‌వో ప్రమీల, వెల్ఫేర్ సెక్రటరీ మోజఫ్ తదితరులు ఉన్నారు.

## దొనకొండ ఇండస్ట్రియల్ కారిడార్, కనిగిరి నిమ్స్‌కు కార్యాచరణ తయారు చేద్దాం

### బిజెపి యువమోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ జివి రెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 1)
మార్కాపురం ప్రెస్ క్లబ్‌లో జరిగిన మార్కాపురం జిల్లా వెలుగొండ జలాల సాధన కార్యాచరణ చర్చ వేదికలో బిజెపి యువమోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ జివి రెడ్డి మాట్లాడుతూ మార్కాపురం జిల్లా వెలుగొండ జలాల సాధనతో పాటు పశ్చిమ ప్రకాశం యువతకి ఉద్యోగ అవకాశాలు, వలసలను అరికట్టడానికి, మార్కాపురం ప్రాంతం అభివృద్ధి చెందాలంటే దొనకొండ ఇండస్ట్రియల్ కారిడార్, కనిగిరిలో నిమ్స్ ఏర్పాటు పై కూడా కార్యచరణ రూపొందించాలని, సాధన సమితి నాయకులకు తెలిపారు. అలానే పశ్చిమ ప్రకాశం అభివృద్ధికి తోడ్పాటుకు కార్యచరణాన్ని రూపొందించి ప్రభుత్వానికి నివేదికలు అందజేయాలని ఈ వేదిక ద్వారా జివి రెడ్డి తెలిపారు.



# ముస్లిం సోదరుల అవసరాలు గుర్తించి చర్యలు చేపట్టాలి

## రంజాన్ మాసం సందర్భంగా అధికారులను ఆదేశించిన మంత్రి నారాయణ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 1)

రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ రెవెన్యూ మున్సిపల్ పోలీస్ శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా రంజాన్ మాసం 30 రోజుల పాటు ముస్లిం సోదరుల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రధానంగా పారిశుద్ధ్య నిర్వహణ, ఒక గంట ముందుగా మున్సిపల్ తాగునీరు అందించడం, వీధిలైట్ల ఏర్పాటు , పోలీస్ పికెటింగ్ తదితర సౌకర్యాలను తక్షణమే అందుబాటులో వచ్చే విధంగా చూడాలని అధికారులు ఆదేశించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు తన దృష్టికి వచ్చాయన్నారు. ఉదయం 3గంటల నుంచి తాగునీరు అందుబాటులోకి వచ్చేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించామన్నారు. అలాగే ముస్లిం సోదరుల అవసరాల మేరకు వివిధ రకాల వస్తువులు కొనుగోలు చేసుకునేందుకు వీలుగా రాత్రి 12:00 వరకు షాపులు తెరిచి ఉంచాలని సూచించడం జరిగిందన్నారు. పోలీస్ అధికారులు అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు. మసీదుల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ చెత్త బుట్టల ఏర్పాట్లను పర్యవేక్షించాలని చెప్పామన్నారు. నిన్న ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు అపార అనుభవంతో అన్ని రంగాల ప్రజలకు ఆమోదయోగ్యమైన బడ్జెట్ను ప్రవేశపెట్టడం జరిగిందని మంత్రి నారాయణ తెలిపారు. నిరుపేదల సంక్షేమం, నిరుద్యోగుల ఉపాధి రెండింటిని రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం చూస్తుందన్నారు. ఇప్పటికే ఇచ్చిన హామీలను నెరవేర్చామని, ఎన్నికల ముందు చెప్పినట్టుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పెంచామని, అలాగే మహిళలకు ఇస్తామన్న మూడో సిలిండర్ల పథకాన్ని ప్రారంభించి మొదటి సిలిండర్ను అందించడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం అయిందని తాము చేతల్లో చూపిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. ఇకపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 123 మున్సిపాలిటీలలో ప్రజలు కట్టే వివిధ రకాల పన్నులను ఆయా మున్సిపాలిటీల అభివృద్ధికి కేటాయించాలని ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగిందన్నారు. ఇటువంటి గొప్ప నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రికి సందర్భంగా మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలియజేశారు. గత ప్రభుత్వం ఆర్థిక ప్రణాళికలు లేక మున్సిపాలిటీలకు వచ్చే ఆదాయాన్ని సి ఎఫ్ ఎం ఎస్ ద్వారా దారి మళ్లించేదని, ఇకపై మున్సిపాలిటీలకు వచ్చే ఆదాయం వారి ఖాతాలోనే ఉంటుందని మంత్రి వివరించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి రోజుకు 135 లీటర్ల రక్షిత తాగునీరు అందించాలని ముఖ్యమంత్రి సంకల్పించారని అందుకోసం ప్రతి ఇంటికి తాగునీటి కొళాయిని ఏర్పాటు చేసే దిశగా అడుగులేస్తున్నారన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం 8500 కోట్ల నిధులను ఇప్పటికే మంజూరు చేసిందని త్వరలో ఆయా పనులను ప్రారంభిస్తామని మంత్రి చెప్పారు. 2014 -19లో తాను మంత్రిగా ఉన్న సమయంలో 1100 కోట్ల హడ్కో నిధులను తీసుకొచ్చి నెల్లూరు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తాగునీటి వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని, చివరి దశలో ప్రభుత్వ మారడంతో పనులు ఎక్కడివక్కడ ఆగిపోయాయని తెలిపారు. తిరిగి 165 కోట్ల నిధులను తీసుకొచ్చి మిగిలిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సంఘం బ్యారేజి త్రాగునీరు పనులను ఈ నెలాఖరులోగా ప్రారంభించనున్నామని ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరికి తాగునీరు అందించేందుకు మరో 500 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి కేటాయించడం జరిగిందని, కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు, అమృత్ పథకం కింద 5350 కోట్లు మరో 8500 కోట్లు కలిపి 1350 కోట్ల నిధులను తీసుకొచ్చి రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను అభివృద్ధి చేస్తామని, గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపార అనుభవంతో ఒక్కొక్కటి చక్కదిద్దుతున్నారని మరో ఆరు నెలల్లో ఆర్థిక వ్యవస్థ గాడిలోకి తీసుకొస్తారని మంత్రి నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరంలోని పలు డివిజన్లకు చెందిన ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

# జీవోలపై అవగాహన కల్పించిన ధికారులు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 1)

ఏపీ రాష్ట్ర మున్సిపల్ పట్టణ శాఖ మంత్రి పొంగనూరు నారాయణ ఆదేశాల మేరకు నూతనంగా జారీ చేయబడిన ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఒ.యం.యస్ నెం. 3, 4, 5, 20 ల పై శిక్షణ, అవగాహన కార్యక్రమం ఈ నెల 1వ తేదీన మధ్యాహ్నం 3 నుంచి 6గంటల వరకు బచ్చల బాలయ్య కళ్యాణ మండపం, రైల్వే స్టేషన్ రోడ్డులో జరిగింది. సదరు కార్యక్రమానికి డాక్టర్ కె.వెంకటేశ్వర రావు, కమీషనరు ఒంగోలు నగరపాలక సంస్థ వారి అధ్యక్షతన పి.మధుకుమార్, రీజనల్ డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, గుంటూరు వారు, నగర మేయర్ గంగాడ సుజాత, బివైవియస్ పవన్ కుమార్, టిపిఏ జడ్ సుధాకర్‌రావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్, ఇ.శ్రీలక్ష్మీ, అసిస్టెంట్ సిటీ ప్లానర్, కె బాబురావు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్స్, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు, వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీలు, ప్రకాశం జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలలో పనిచేయుచున్న టౌన్ ప్లానింగ్ ఆఫీసర్స్, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్స్, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు,వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీలు, జిల్లాలోని లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్, బిల్డర్స్ ఈ కార్యక్రమమునకు హాజరయ్యారు. ప్రభుత్వం వారు జారీ చేసిన పట్టణ ప్రణాళిక విభాగంలో నూతన జి.ఒ.యమ్.యస్ నెం.3 లేఔట్, జి.ఒ.యమ్.యస్ నెం.4 నందు బిల్డింగ్ రూల్స్ మార్పులు, జి.ఒ.యమ్.యస్ నెం. 5 డెలిగేషన్ పవర్స్ , జి.ఒ.యమ్.యస్ నెం.20 నందు సెల్ఫ్ సర్టిఫికేట్ స్కీంపై శిక్షణ, అవగాహన కార్యక్రమంలో పై తెలిపిన వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీలు, లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ ప్రజలకు అవగాహన కల్పించే విధముగా చూడాలని నూతన ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు సిబ్బంది, లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ పనిచేయాలని పి.మధుకుమార్, రీజనల్ డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, గుంటూరు వారు తెలిపారు. డాక్టర్ కె.వెంకటేశ్వర రావు, కమీషనరు, ఒంగోలు నగరపాలక సంస్థ వారు బిల్డింగ్ నిర్మాణము జరిగేటప్పుడు ఎటువంటి అతిక్రమములు ,అనుమతికి మించి అంతస్తులు నిర్మించిన, సెట్బ్యాక్స్ లేకుండా నిర్మాణాలు చేసిన, రోడ్లపై ర్యాంపులు కట్టడం పై ప్రజలకు టౌన్ ప్లానింగ్ రూల్స్ పట్ల అవగాహన కల్పించే విధముగా అందుకు సిబ్బంది, లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ పనిచేయాలని తెలిపారు. సదరు శిక్షణ కార్యక్రమములో పాల్గొన్న అందరు సిబ్బంది, వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీలు, జిల్లాలోని లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్, బిల్డర్స్‌కి పూర్తి అవగాహన కార్యక్రమం ద్వారా తెలిపారు.

# పేద, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్

### ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్లో అధిక ప్రాధాన్యత
### కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతలలో రైతు సంక్షేమమే ప్రధానం
### సంక్షేమానికి, మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత
### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 1)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన మొట్టమొదటి పూర్తిస్థాయి బడ్జెట్లో సంక్షేమానికి ,అభివృద్ధికి ,హామీల అమలుకు సమ ప్రాధాన్యత ఇచ్చి స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేయడం జరిగిందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. వైసీపీ చేసిన విధ్వంసాల నుంచి వ్యవస్థలను పునరుద్ధరిస్తూ అనేక సవాళ్లను, సంక్లిష్ట పరిస్థితులను అధిగమించి రాష్ట్రాన్ని పునర్నిర్మించాలా బడ్జెట్ రూపొందించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, రైతుల,మహిళల కొనుగోలు శక్తి పెరిగేలా ప్రాంతీయ అసమానతలు అధిగమించేలా అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యత ఇచ్చే బడ్జెట్ రూపొందించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వ దుర్మార్గపు పన్నులు తొలగిస్తూ ప్రజలపై ఎటువంటి కొత్త పన్నులు భారం మోపకుండా రాష్ట్రానికి రెవెన్యూ సమకూరేల బడ్జెట్ రూపొందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రానికి వెన్నెముక లాంటి రైతుల కోసం పెట్టుబడి సహాయానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ అన్నదాత సుఖీభవ పథకానికి బడ్జెట్లో 6300 కోట్లు కేటాయించడం ద్వారా రైతులకు వెన్నుదన్నుగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని, సాగుకు అవసరమైన పెట్టుబడి వెతుక్కోవలసిన అవసరం లేకుండా ప్రభుత్వమే సహకారం అందిస్తుందని, వ్యవసాయ అనుబంధ రంగాలకు భారీ ఎత్తున నిధులు కేటాయించడం జరిగింది. పంటలకు మద్దతు ధర కల్పించే లాగా రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచిన కేటాయింపులు జరపటం చారిత్రాత్మకమని తెలిపారు. గత ప్రభుత్వం సమర్థిత వల్ల నిర్వీర్యమైన వైద్య రంగాన్ని గాడిలో పెట్టేలా బడ్జెట్లో పెద్దఎత్తున నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. మహిళా సంక్షేమమే కుటుంబ సమాజ సంక్షేమని మహిళ శిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఈ బడ్జెట్ రికార్డు స్థాయిలో 4,332 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. విద్య, సాగునీటి రంగం , ఐటి ,పరిశ్రమల గ్రామీణ అభివృద్ధి ,మౌలిక సదుపాయాల కల్పన వంటి ఇతర రంగాలకు బడ్జెట్లో భారీ కేటాయింపులు చేయటం జరిగిందని పేర్కొన్నారు. బడ్జెట్లో విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందని, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 2.43 లక్షల మంది విద్యకు దూరమవ్వటం జరిగిందని, పాఠశాల విద్యకు 31,806 కోట్లు కేటాయించి విద్యారంగాన్ని బలోపేతం చేయటం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. 2025-26 విద్యాసంస్థల నుంచి విద్యార్థులకు తల్లికి వందనం కింద రూ.15,000 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. గత బడ్జెట్‌తో పోలిస్తే కూటమి ప్రభుత్వం సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ బీసీ సంక్షేమానికి రూ.47,456 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ.20,281 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ.8,159 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి రూ.5,434 కోట్లు ఈడబ్ల్యూఎస్ సంక్షేమం కోసం రూ.10,619 కోట్లు కేటాయించి బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి బాటలు వేయటం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు.

# నాయీ బ్రాహ్మణులకు పెద్దపీట వేసిన సీఎం చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 1)

చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో నాయి బ్రాహ్మణులకు పెద్ద పీట వేయడం పట్ల ఆ సామాజిక వర్గ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఒంగోలులోని ఎన్ టి ఆర్ భవన్‌లో చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం నాయీ బ్రాహ్మణ నాయకులు మీడియాతో మాట్లాడుతూ మొదటి నుండి తెలుగుదేశం పార్టీ నాయీ బ్రాహ్మణులకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులను పూర్తిగా విస్మరించిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే నాయి బ్రాహ్మణులకు అన్ని రకాలుగా సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయి బ్రాహ్మణులకు కార్పొరేషన్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు. నాయీ బ్రాహ్మణులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందిస్తామని హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దానికి సంబంధించి 450 కోట్లు విద్యుత్ రాయితీ కింద కేటాయించిందన్నారు. ఆదరణ -1, ఆదరణ -2 కింద పనిముట్లు అందించేందుకు 1000 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వ నిర్ణయం పట్ల నాయీ బ్రాహ్మణులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ నిడమానూరి రమేష్, నాయీ బ్రాహ్మణ మాజీ డైరెక్టర్ పెళ్లూరి చిన్న వెంకటేశ్వర్లు, రాష్ట్ర సాధికారక కమిటి సభ్యులు పిల్లుట్ల సుధాకర్, ఒంగోలు నగర క్షౌర శాల సంఘం అధ్యక్షుడు అన్నవరపు వెంకటరావు, ఒంగోలు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నిడమానూరి హనుమంతరావు, నిడమానూరి యలమంద తదితరులు పాల్గొన్నారు.



# బాలికల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం సిడిపిఓ పి సరోజిని









(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 1)

బాలికల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని సిడిపిఓ పి సరోజిని అన్నారు. శనివారం ఎన్‌జీఓ కాలనీలోని అంగన్ వాడీ కేంద్రం వద్ద మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ పాఠశాలలు బలోపేతం అయినపుడే చిన్నారుల్లో నైపుణ్యత పెరుగుతుందన్నారు. తల్లులు వారి పిల్లలను విధిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలోని ఓ చిన్నారికి జన్మదిన కార్యక్రమం నిర్వహించారు. కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక గర్ల్స్ హైస్కూల్‌లో బాలికలు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సిడిపిఓ సరోజిని, హెచ్ఎం విజయలక్ష్మిలు ప్రారంభించారు. భేటి బచావో - భేటి పడావో అనే నినాదంతో ర్యాలీ నిర్వహించడం జరిగిందని సూపర్ వైజర్ కే సుమతి అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకురాలు ఎస్ సుజాత, కార్యకర్తలు సత్యవతి, రవి కుమారి, మల్లీశ్వరి, విష్ణుప్రియ, అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పొదిలి కొండమ్మ అంత్యక్రియలకు ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 1)

పొదిలి నగర పంచాయతీలోని పోతవరంలో శుక్రవారం స్వర్గస్తులైన పొదిలి కొండమ్మ అంత్యక్రియలకు రూ.5000ల ఆర్థిక సాయాన్ని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కార్యదర్శి కాకునూరి యల్లమందారెడ్డి, మండల కార్యదర్శి అశోక్ బండి, డైరెక్టర్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మీడియా ప్రతినిధి షేక్ బాజీ కరీముల్లా, ఆఫీస్ అసిస్టెంట్ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి డాక్టర్ స్వామి ఆదేశాలతో మర్రిపూడిలో స్పెషల్ గ్రీవెన్స్ డే



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, మార్చి 1)

మండల కేంద్రమైన మర్రిపూడిలో ఈనెల 3వ తేదీ సోమవారం ప్రజా సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ డే ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆదేశాలు జారీ చేశారు. శనివారం మండలంలోని గార్లపేట గ్రామ పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం పంపిణీ, 73 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. సందర్భంగా కనిగిరి ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డితో మాట్లాడుతూ మూడవ తేదీ సోమవారం మర్రిపూడి గ్రీవెన్స్ డే లో పాల్గొని ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. గ్రీవెన్స్ డే ఏర్పాట్లు చేయాలని వివిధ రకాల సమస్యలకు సంబంధించి అందుబాటులో ఉండి ప్రజా సమస్యలకు పరిష్కార దశగా పనిచేయాలని తహసీల్దార్ జోల నరసింహారావుకి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం జరిగే గ్రీవెన్స్ డే కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ కూడా తప్పక హాజరుకావాలని మంత్రి తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని మండల నాయకులకు,ప్రజలకి కార్యకర్తలకు తెలిపారు.

# అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటున్న ప్రజాకర్షక బడ్జెట్

## మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 1)**

కూటమి ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ప్రజా కర్షకగా ఉందని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. మాచర్ల పట్టణంలోని తన ఆఫీస్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులు చూస్తుంటే రాష్ట్రానికి అభివృద్ధి పథంలోకి ముందుకి నడపడంలో సరిపడ నిధులను కేటాయించడం జరిగినది. రాష్ట్రంలో దీర్ఘకాలికంగా రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ ని ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు దక్కుతుందని అన్నారు. గత ఐదు సంవత్సరాల తర్వాత భారీగా బడ్జెట్ తొలిసారి 3లక్షల 22వేల 359 కోట్ల రూపాయల బడ్జెట్ రూపంలో ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని అన్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి 48 వేల కోట్ల రూపాయలు, విద్యా రంగానికి 40 వేల కోట్ల రూపాయలు కేటాయించడమే గాక, రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు అన్ని ప్రాంతాలకు సమాన అవకాశం కల్పించడం బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ఆంధ్రుల కలల రాజధాని ప్రజల రాజధాని అమరావతికి 6 వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా 6 వేల 7 వందల కోట్ల రూపాయలు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వాన్ని దక్కుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలని పరిశ్రమలు రావాలన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావాలని కోరారు. వ్యవసాయ రంగానికి కూడా మంచి లాభాల పంట పండించడం కోసమే. భారీ బడ్జెట్ నిధుల విడుదల చేయడం జరిగింది. గత ప్రభుత్వం లాగా ఓటు కోసం కాదని సుదీర్ఘ రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ అని తెలియజేయడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఎన్నో పథకాలను పక్కకు పెట్టింది. వాటిలో ప్రధానమైనది బీసీలకు ఆదరణ లాంటి పథకాలను కూడా వైసీపీ ప్రభుత్వం పక్కన పెట్టడం జరిగినది. కానీ కూటమి ప్రభుత్వంలో ఆదరణ పథకాన్ని కూడా మరల అమలు చేసి ప్రజల్లోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ ఆదరణ పథకం ద్వారా బీసీలైనటువంటి కుమ్మరి. మంగలి.సకల. నాయి బ్రాహ్మణులు, కంసలి,గౌడ స్మృతులు, చేతి వృత్తి పనివారు అందరికీ కూడా ఈ పథకాల ద్వారా ఎంతో లబ్ధి చేకూరుతుందని అన్నారు. రాష్ట్రంలోనూ ఉన్న పేద ప్రజలకు వైద్యం ఖర్చులు పెరిగిపోయాయని వారికోసం ఒక్కొక్క వ్యక్తికి 25 లక్షల రూపాయలు వైద్య సౌకర్యాలు అందేలాగా ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. అలాగే సూపర్ సిక్స్ పథకాలు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, కూడా నిధులు కేటాయించడం జరిగిందని మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం మే నెలలో ఉగాది పండగ నుండి అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇకనుంచి అయినా వైసీపీ నాయకులు నోటికి తాళాలు పడతాయని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని అన్నారు. అన్నా క్యాంటీన్ కానీ పెన్షన్ 3000 నుండి 4000 పెంచడంలో , దీపం పథకం కింద ఉచితంగా సంవత్సరానికి మూడు సిలిండర్లు ప్రారంభించడం జరిగినది. రాబోయే మే నెల నుండి తల్లికి వందనం అన్నదాత సుఖీభవ కార్యక్రమం ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం, నిధులు కేటాయించడం జరిగింది. రాష్ట్ర అభివృద్ధిని రాష్ట్ర సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన బడ్జెట్ గా అభివర్ణించారు.రాబోయే రోజుల్లో నిరుద్యోగుల అందరికీ కూడా ఉపాధి అవకాశాలు కల్పించడానికి రాష్ట్రానికి భారీగా పరిశ్రమలు తీసుకురావడానికి ఎన్నో రాయితీలు కల్పించడం జరుగుతుంది. రాష్ట్రానికి ఆయువు పట్టయినటువంటి సాగునీటి ప్రాజెక్టులను అలాగే లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయడానికి జల వనరుల శాఖకు కూడా భారీగా నిధులు కేటాయించిన. ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.



గతంలో ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు ఇవ్వడం జరిగింది. అదే పథకాన్ని నాయీ బ్రాహ్మణులకు చేనేత పని వాళ్లకు కూడా ఉచితంగా కరెంటు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్సీ ,ఎస్టీ లకు కూడా ఎస్సీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కి ఆటోలు రైతులకు ట్రాక్టర్లు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ చెందుతుందని అన్నారు. ఎస్సీ. ఎస్టీ.బిసి. గాని ప్రతి ఒక్కరిని అభివృద్ధి పథంలోకి నడపడమే లక్ష్యంగా సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని. రాబోయే రోజుల్లో వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేసుకుంటూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని అలాంటివి నమ్మకుండా ప్రజలకు మంచి చేసే విధంగా ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త పనిచేయాలని ఆయన తెలిపారు.

# రంజాన్ చాంద్ ముబారక్ కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 1)**

నెల వంక కనిపించింది. పవిత్ర రంజాన్ మాసం ఆరంభమైంది. నెలంతా ఉపవాసాలు, పవిత్ర ఖురాన్ పఠనం, తరావీ నమాజ్ భక్తి శ్రద్ధలతో చేపట్టే ముస్లిం సోదర,సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. అల్లా దయతో క్రమశిక్షణ, శాంతి, సహనం, దాన గుణంతో కఠోర ఉపవాస దీక్షలు సాగాలని దేవుడిని ప్రార్థిస్తున్నామన్నారు.

# కేంద్ర బడ్జెట్ పై అవగాహన సదస్సు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 1)**

కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో మన దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై అవగాహన సదస్సు ఒంగోలు కిస్ కాలేజీ అసెంబ్లీ హాల్ నందు విద్యావేత్తలు పట్టణ ప్రముఖులతో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ, బిజెపి జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు అధ్యక్షతన పాల్గొన్నారు. ఈ సందర్భంగా యామిని శర్మ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాల వారికి ఉపయోగమైనది. ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలకు 12 లక్షల వరకు ఆదాయ పన్ను కట్టనవసరం లేదు. సీనియర్ సిటిజనులకు టీడీస్ యూనియన్ పరిమితిని 50000 నుండి 1 లక్షకు, వైద్య రంగంలో కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన డ్వాక్రా మహిళలకు గ్రామీణ క్రెడిట్ కార్డులు అందించనున్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పరిమితిని ఇచ్చారన్నారు. జిల్లా అధ్యక్షులు సేగ్గం శ్రీనివాసరావు మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్యంగా ఈ బడ్జెట్ను ప్రవేశపెట్టారు. ఇది అందరికీ ఆమోదమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, ఎం విజయలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శివాజీ యాదవ్, డి. శ్రీనివాస్, రాధాకృష్ణ, మోజి, అనీల్, విజయరావ్, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ చాంద్ ముబారక్

## యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మార్చి 1)**

పవిత్ర రంజాన్ మాసం ఆరంభంతో నెలరోజులు కఠోర ఉపవాసాలు ఉంటూ...పవిత్ర ఖురాన్ పఠనం చేస్తూ...తరావీహ్ నమాజ్ భక్తి శ్రద్ధలతో చేయనున్న ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలువుతున్నట్లు యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. అల్లాహ్ దయతో క్రమశిక్షణ, శాంతి, సహనం, దాన గుణంతో మీరందరు కఠోర ఉపవాస దీక్షలు చేయాలని అల్లాహ్ ను ప్రార్థిస్తున్నామని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు.

# రంజాన్ శుభాకాంక్షలు మాజీ ఎమ్మెల్యే బుర్రా



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 1)**

పవిత్ర ఆరాధనలకు, క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ఉపవాస దీక్షలకు ఉపక్రమించిన ముస్లిం సోదరులకు కందుకూరు వైసీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ రంజాన్ నెల ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# వెలిగొండ ప్రాజెక్టుకు బడ్జెట్లో రూ.2000 కోట్లు నిధులు కేటాయించాలి

## - బడ్జెట్లో సవరణ చేయాలి - సిపిఎం డిమాండ్




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 1)**

రాష్ట్ర బడ్జెట్లో ప్రకాశం జిల్లా అభివృద్ధికి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం జిల్లా అవమానించడమే. జిల్లాకు తలమానికంగా ఉన్న వెలుగొండ ప్రాజెక్టుకు నామమాత్రపు నిధులు కేవలం 359.50 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయం బడ్జెట్ సవరించి కనీసం 2000 కోట్ల రూపాయలైనా కేటాయిస్తే గాని 2026వ సంవత్సరంలో నీరు విడుదల కాదు.కానీ రాష్ట్ర ప్రభుత్వంనిర్మాణాలు పూర్తిచేసే దృష్టి ఉద్దేశాలతో లేదని బడ్జెట్ కేటాయింపులను బట్టి అర్థమవుతున్నది. కూటమి ప్రభుత్వానికి ఈ ప్రాజెక్టును పూర్తిచేస్తే పూర్తి దేశ ఉద్దేశం లేకపోవడం విచారకరం. శనివారం సిపిఎం ఆధ్వర్యంలో ఒంగోలు సాగర హెటల్ సెంటర్లో బడ్జెట్ పై నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నగర కార్యదర్శులకు సభ్యులు తంబి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకాశం జిల్లా నిధులు కేటాయించుకోవడం అన్యాయం అన్నారు. జిల్లా కేంద్రానికి. ద గ్గరలో ఉన్న ఆంధ్రకేసరి యూనివర్సిటీకి, విమానాశ్రయానికి, పట్టణాభివృద్ధి, హార్బర్‌కి గాని నిధులు వెచ్చించలేదన్నారు. నగరంలో మంచినీటి సమస్య పరిష్కారానికి గాని జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి నామమాత్రపు నిధులు కూడా కేటాయించకపోవడం జిల్లా ప్రజలను మోసం చేయడమే కాబట్టే బడ్జెట్ సమావేశాల్లో కూటమి ప్రభుత్వం తరపున గెలిచిన ఆరు మంది ఎమ్మెల్యేలు బడ్జెట్లో నిధులు సాధించడానికి ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని ఆయన అన్నారు. మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని టిట్కో ఇల్లు, ఇళ్ల స్థలాల సమస్య నగరంలో మౌలిక సదుపాయాలకి, పట్టణాభివృద్ధి కోసం, మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు కేటాయింపులు, నామ మాత్రమే. దాదాపు 25 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇళ్ళకు సంబంధించిన సమస్య మీద ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది. కాబట్టి ఈ సమస్యల మీద బడ్జెట్లో కూడా చర్చించే నిధులు రాబట్టేందుకు చొరవ చూపాలని అధికారపార్టీ ఎమ్మెల్యేలను ఆయన కోరారు. ఈ బడ్జెట్ సవరణలో వచ్చేంత వరకు జిల్లా ప్రజలు పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర జిల్లా కమిటీ సభ్యులు జి రమేష్, బంక సుబ్బారావు, ఎస్టీ హుస్సేన్, హనుమంతరావు, మాలకొండయ్య, సుబ్బారెడ్డి, ఎస్‌డి హుస్సేన్, జి ఆదిలక్ష్మి, కే ఎఫ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# వై పాలెం సబ్ రిజిస్టర్ పై చర్యలు తీసుకోండి

## అనుమతిలేని లింగనిర్ధారణ కేంద్రాల నిర్వాహకుల పై కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సుజన్ మాదిగ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 1)**




యర్రగొండపాలెం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్, సిబ్బంది దళితులకు చెందిన ప్రభుత్వ సీలింగ్, అసైన్డ్ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి, లక్షల రూపాయలు దండుకుంటున్నారని వారిపై విచారణ చేసి, చట్టపరమైన చర్యలు చేపట్టాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ శనివారం ఒంగోలు ప్రకాశం భవనంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకి సుజన్ మాదిగ ఫిర్యాదు చేశారు. అదేవిధంగా యర్రగొండపాలెంలో తిరుమల శ్రీనివాస నర్సింగ్ హెమ్ పేరుతో, అనర్హులైన ల్యాబ్ టెక్నీషియన్ చే, ఎటువంటి డాక్టర్ అనుమతి లేకుండా (ఆడబిడ్డ లేదా మగ బిడ్డ అని నిర్ధారించే) లింగ నిర్ధారణ పరీక్షల పేరుతో, నిరుపేదల నుండి లక్షలాది రూపాయలను కొల్లగొట్టి, సొమ్ము చేసుకుంటున్నారని, పై రెండు సమస్యలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు చేపట్టాలని సుజన్ మాదిగ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పశ్చిమ ప్రాంతంలో దళితులు,నిరుపేదలు ఎక్కువ మంది జీవించే ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో, నిత్యం భూ సమస్యలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని, దీనికి ఉదాహరణ వెంకటాద్రిపాలెం ప్రభుత్వ అసైన్డ్, సీలింగ్, అసైన్డ్, భూములను రిజిస్ట్రేషన్ అధికారులతో కుమ్మక్కైన రెవెన్యూ అధికారులు, రికార్డును సైతం మాయం చేసి, భూ దందాలకు పాల్పడి లక్షల రూపాయలు దండుకుంటున్నారన్నారు. ఈ కేసులో తహసిల్దార్, సర్వేయర్, విఆర్ఓ లను సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారని, ప్రభుత్వ భూములను తెలిసిన, ప్రైవేటు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ ద్వారా కట్టబెడుతున్న యర్రగొండపాలెం రిజిస్టర్ కార్యాలయ సిబ్బందిలపై, విజిలెన్స్ విచారణ చేపట్టాలని సుజన్ మాదిగ డిమాండ్ చేశారు. దీంతోపాటుగా ఎర్రగొండపాలెం లోనే తిరుమల శ్రీనివాస ప్రజా వైద్యశాల అనే పేరుతో, ఆడబిడ్డ లేదా మగ బిడ్డ అని నిర్ధారించే లింగ నిర్ధారణ పరీక్షలు, ఎటువంటి అనుమతులు లేకుండా, ల్యాబ్ టెక్నీషియన్ అడ్డం పెట్టుకొని లక్షల రూపాయలు నిరుపేదల నుండి దండుకుంటున్నారని, అటువంటి అనుమతి లేని వైద్య కేంద్రాలను రద్దు చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు.ఈ రెండు సమస్యలపై ప్రత్యేక విచారణ చేయించి తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పిఎస్ ప్రతినిధులు జి త్యాగరాజు, కె విజయ్ కుమార్, మంద సుధాకర్, వంశీ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీ హై స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 1)**

మండల పరిధిలోని భీమవరం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ప్రధాన ఉపాధ్యాయుడు బండి సుబ్బారావు ఆధ్వర్యంలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పించడానికి ఒక మాసం పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దానిలో భాగంగా బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు మేడికొండ భాస్కర్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు మాలకొండ ప్రసాద్ విద్యార్థులు తయారు చేసిన టిఎల్ఎంతోపాటు పాఠశాలలో ఉన్న సైన్స్ పరికరాలను ప్రదర్శించారు. అనంతరం హెచ్ఎం బండి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మొదట రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సర్ సివి రామన్ చిత్రపటానికి గౌరవ హెచ్ఎం, ఉపాధ్యాయులు పూలమాలవేసి నివాళులర్పించారు. హెచ్ఎం బండి సుబ్బారావు ,మాట్లాడుతూ సైన్స్ అనేది సత్యాన్ని శోధించి రుజువు చేసి బోధిస్తుందని , సమాజంలోని ప్రతి ఒక్కరూ సైన్సును అనుసరిస్తూ మూఢనమ్మకాలను వదిలేయాలని, అపోహలు కలిగించే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్ ఉపాధ్యాయులు మేడికొండ భాస్కర్, పాలకొండ ప్రసాద్ సైన్స్ గురించి జాతీయ సైన్స్ దినోత్సవం మరియు సర్ సివి రామన్ జీవిత విశేషాలు గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు . సైన్స్ ప్రాధాన్యత పట్ల ఉపాధ్యాయులు అనూక్ అభిషేక్ మరియు చిట్టిబాబు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, మస్తాన్ వలి, హేమలత మేడం ,సుబ్బారావు సిబ్బంది హనుమంతరావు ,బుజ్జయ్య పాల్గొన్నారు సైన్స్ డే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సైన్స్ ఉపాధ్యాయులు మేడికొండ భాస్కర్ , మాలకొండ ప్రసాద్‌లను హెచ్ఎం బండి సుబ్బారావు అభినందించడంతో కార్యక్రమం ముగిసింది.










# చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్

## నిందితుడి నుంచి సుమారు 9 సవర్ల బంగారం, రూ.20,000 నగదు స్వాధీనం

## మొత్తం విలువ సుమారు రూ.5,60,000గా గుర్తించిన పోలీసులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 1)
ఇంటి తాళాలు పగలగొట్టి, వారి ఇంటిలో ఉన్న రెండు బీరువాలు లాకర్ పగుల కొట్టి అందులో ఉన్న బంగారం దొంగతనం చేసిన ముద్దాయిన పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి సుమారు 9 సవర్లు బంగారం, రూ.20 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. వాటి మొత్తం విలువ సుమారు రూ.5,60,000గా ఉంటుందని పోలీసులు మీడియాకు వెల్లడించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. ఒంగోలు పట్టణంలోని ధారావారి తోటలోని దర్గా సెంటర్ వద్ద నివశించే ఎస్కే మస్తాన్ బాబా కుటుంబం బొమ్మల వ్యాపారం చేసుకుంటూ జీవిస్తూ శివరాత్రి పండుగ సందర్భంగా చిన్నగంజాంలో జరిగే తిరునాళ్లలో బొమ్మల వ్యాపారం చేసుకునే నిమిత్తం అతని కుటుంబ సభ్యులు, అతని అన్న కుటుంబ సభ్యులు ఫిబ్రవరి 23న ఇంటికి తాళాలు వేసి చిన్నగంజాంలో బొమ్మల వ్యాపారం చేసుకునే నిమిత్తం వెళ్లారు. అనంతరం 25న భాష అను వ్యక్తి మస్తాన్ బాబాకు ఫోన్ చేసి మీ ఇంటిలో దొంగతనం జరిగిందని చెప్పగా, మస్తాన్ బాబా ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగలగొట్టిబడి వారి ఇంటి లోగల రెండు బీరువాలు లాకర్ పగలగొట్టి అందులో ఉన్నాయి. దొంగిలించబడిన బంగారం సుమారు 9 సవర్లు, రూ.20,000 నగదు, వాటి మొత్తం విలువ సుమారు రూ.5,60,000గా గుర్తించారు. వారు ఇంటిలో లేని సమయంలో ఎవరో గుర్తుతెలియని దొంగలు ఇంటి తాళాలు పగలకొట్టి ఇంట్లోకి ప్రవేశించి బంగారు నగలు డబ్బులు దొంగిలించారని తగు చర్య నిమిత్తం మస్తాన్ బాబా ఒంగోలు వన్‌టౌన్ పోలీసు స్టేషన్ నందు రిపోర్ట్ చేశారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు డీఎస్పీ ఆర్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు వన్ టౌన్ పీఎస్ ఎస్ఐ ఎంవీ నాయక్, ఒంగోలు వన్ టౌన్ పీఎస్ కె.సురేష్, ఏ ఎస్ఐ ఎం.సాయి, హెచ్‌సీ జి.విజయ్ హెచ్‌సీ కానిస్టేబుళ్లు ఎం.అనిల్, ఒంగోలు వన్‌టౌన్ పీఎస్‌లతో , కూడిన ప్రత్యేక బృందాలుగా ఏర్పడి అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తూ , సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయిని గుర్తించి తేదీ 01-03-2025న 18.30 గంటలకు ఒంగోలు టౌన్ మామిడి పాలెం సెంటర్ నుండి భాగ్యానగర్ వెళ్ళు జంక్షన్ వద్ద, నిందితుడిని అరెస్టు చేసి, చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు షేక్ ఖాజా తండ్రి మస్తాన్, 21 సంవత్సరాలు ముస్లిం కులము, భాగ్యనగర్ 10వ లైన్, విజయనగర్ కాలనీ, ఒంగోలు టౌన్ ప్రస్తుతం హౌసింగ్ బోర్డు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు వివరాలు మీడియాకు వెల్లడించారు. వాటిలో బంగారపు బ్రాస్లేట్ 1- సుమారు 22 గ్రాములు, (2) బంగారు చైన్ 1- సుమారు 14 గ్రాములు, (3) బంగారు చైన్ 1- సుమారు 9 గ్రాములు, (4) బంగారపు ఉంగరం 1- సుమారు 5 గ్రాములు ,(5) బంగారపు కమ్మలు జత - సుమారు 6 గ్రాములు , (6) బంగారపు నల్ల పూసల నెక్లెస్ 1 - సుమారు 10 గ్రాములు ,(7) బంగారు ముక్కుపుడకలు చిన్నవి 13- సుమారు 1.5 గ్రాములు (8) బంగారపు సాయి బాబా బొమ్మ గల లాకెట్ 1 సుమారు 0.80 గ్రాములు, (9) వెండి పట్టీలు ఒక జత- సుమారు 90 గ్రాములు. మొత్తం స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు మొత్తం విలువ రూ.5,50,000గా పేర్కొన్నారు. దొంగతనం కేసును స్వల్ప వ్యవధిలోనే ముద్దాయిని గుర్తించి చోరీసొత్తును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని జిల్లా ఎస్పీ దామోదర్ అభినందించారు.

## చెత్తతొలగింపుకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి పొంగూరు నారాయణ, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి



(షణ్ముఖ వెలుగు, సర్వేపల్లి, మార్చి 1)
నగరంలోని తొమ్మిదవ డివిజన్ పరిధిలో ఉన్న అల్లిపురం డంపింగ్ యార్డ్‌లో చెత్త తొలగింపు కార్యక్రమానికి రాష్ట్ర పురపాలక శాసన మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, సర్వేపల్లి శాసనసభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, కువ్వారపు బాలాజీ తదితర ముఖ్య నాయకులతో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం చెత్త పై పన్ను విధించి చెత్త ప్రభుత్వంగా మిగిలిపోయిందని, ప్రజలపై చెత్త పన్ను విధించి 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మిగిల్చి పోయిందని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పటికే 30 లక్షల టన్నుల చెత్త తొలగించడం జరిగిందని, మిగిలిన 55 లక్షల టన్నుల చేతను అక్టోబర్ 2 నాటికి పూర్తిగా తొలగిస్తామన్నారు. నేడు అల్లిపురం డంపింగ్ యార్డ్, దొంతాలి డంపింగ్ యార్డ్ లో చెత్త తొలగింపునకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో చెత్తను తొలగించే కార్యక్రమం చేపట్టామన్నారు. రానున్న ఆరు నెలల్లో డంపింగ్ యార్డ్ లో పూర్తిస్థాయి చెత్త తొలగించి గ్రీనరీని ఏర్పాటు చేస్తామన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా గత ప్రభుత్వం 10 లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. రాష్ట్రమున్సిపాలిటీల ఆదాయాలను దారి మళ్లించి ఆర్థిక వ్యవస్థను చిన్నభిన్నం చేసిందన్నారు. గత ప్రభుత్వం చట్టాలను ఉల్లంఘించి ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడిందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఏప్రిల్ ఒకటి నుంచి రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ప్రజలు వివిధ రూపాల్లో కట్టే పన్నులతో ఆయా మున్సిపాలిటీల అభివృద్ధికి కేటాయించడం అభినందనీయమని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో స్వచ్ఛభారత్ కింద 2800 కోట్లు నిధులు రాష్ట్రానికి మంజూరైన మ్యాచింగ్ గ్రాంట్స్ కట్టక పోవడంతో నిర్లక్ష్యం చేసిందన్నారు. రోడ్లను శుభ్రపరిచేందుకు 72 స్వీపింగ్ యంత్రాలను కొనుగోలు చేస్తున్నామని, త్వరలో యంత్రాలతో రోడ్లను శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టనున్నామని మంత్రి తెలిపారు. నెల్లూరు నగరాన్ని అభివృద్ధి కి మంత్రి నారాయణ ఎంతో కృషి చేస్తున్నారని ఎంఎల్ఏ సోమిరెడ్డి చంద్ర మోహనరెడ్డి అన్నారు. తమ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఉండడం మూలంగా ఎంతోమంది అనారోగ్యం పాలవుతున్నారన్నారు ఇదే విషయమై మంత్రి నారాయణ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ తొలగింపుకు 23.88 కోట్ల తో చర్యలు చేపట్టారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ శ్రీనివాసులురెడ్డి, మునిసిపల్ కమీషనర్ సూర్యతేజ, పలువురు నాయకులు, అధికారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు విలువలతో కూడిన విద్య ముఖ్యం హెచ్‌ఎం శివరామకృష్ణ

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 1)
మండలంలోని ముండ్లమూరి వారి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థుల వార్షికోత్సవం ప్రధానోపాధ్యాయులు శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతి దేవి పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శివరామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సభా కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, ఆంధ్ర రత్న అవార్డు గ్రహీత కొండపి విశ్వేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయులు బొప్పరాజు పెద గురవయ్య ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, నేటి రోజుల్లో విలువలతో కూడిన విద్య ఎంతో అవసరమని, పరీక్షా సమయంలో మంచి ఆహారాన్ని తీసుకుంటూ జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. మంచి ఉత్తీర్ణత సాధిస్తే విద్యార్థులకు మంచి ప్రోత్సాహకాలు అందిస్తామని ముఖ్య అతిథులు తెలిపారు. బొప్పరాజు పెద్ద గురవయ్య విద్యార్థులకు పరీక్ష అట్టలు, రవ్వా శ్రీనివాసులు విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, విశ్వేశ్వరరావు విద్యార్థులకు పెన్నులు అందజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెరుకూరు సుంకిరెడ్డిపాలెం గ్రామాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## మంత్రి డాక్టర్ స్వామికి గార్లపేటలో ఘన స్వాగతం


(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, మార్చి 1)
మండలంలోని గార్లపేటలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్, పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి సహాయ, సహకారాలతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన పల్లె పండుగ పథకంతో రూ.73 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సిసి రోడ్డు పనులను ప్రారంభించినరంతనం ఎస్సీ కాలనీలో జరగనున్న సమావేశానికి వెళ్ళుతున్న తరుణంలో కాలనీ సమీపంలోనే గార్ల పేట దళిత మహిళలు పూల మాలలతో, పూలు చల్లుకుంటూ పూల వర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. మహిళలందరూ ఒక్కసారిగా వాళ్ల సాంప్రదాయ పద్ధతిలో వందనాలు తెలియజేశారు. ఒకప్పుడు కాలనీ లోకి రావాలంటే మాగాణి గట్టుల మీద నడుచుకుంటూ వచ్చిన పాత జ్ఞాపకాలను మంత్రి మహిళలతో పంచుకున్నారు,గ్రామ సమీపంలో నుండి సభ వేదిక వరకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య, శాంతి ఆంధ్ర పత్రిక ఎడిటర్ గురిజాల బాబురావు, మండల ఎస్సీ సెల్ విభాగం నాయకులు గురిజాల రాజేష్, ఉచ్చూరి ఇశ్రాయేలు, కొమ్ము ఇస్సాకు, మాజీ ఎంపిటిసి సభ్యులు సామేలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





## ముస్లిం సోదరులకు మాజీ మంత్రి మానుగుంట శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 1)



పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షా నెలారంభం ముస్లింలు అత్యంత నిష్ఠగా ఉపవాసం ఉండే రంజాన్ ఉపవాస పవిత్ర దినాలు ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదరులకు మాజీ మంత్రి మానుగుంట మహిధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్రమైన రంజాన్ మాసంలో క్రమ శిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ మాసం అల్లాహ్ మీ కష్టాలను తొలగించి, మీకు శాంతి, సంపద, ఆనందం, ఆరోగ్యం, శ్రేయస్సు, మీకు సంతోషకరమైన జీవితాన్ని ఇవ్వాలని మీ జీవితం ఆనందంగా ఉండాలని అల్లా ఆశీర్వాదంతో చిరునవ్వుతో జీవితాన్ని కొనసాగించాలన్నారు. ఆ అల్లాను ప్రార్థిస్తూ రంజాన్ నెల ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## రంజాన్ చాంద్ ముబారక్ టిడిపి నాయకులు పిడుగు శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 1)
మార్చి 1వ తేదీ నెల వంక కనిపించింది. పవిత్ర రంజాన్ మాసం ఆరంభమైంది. నెలంతా ఉపవాసాలు, పవిత్ర ఖురాన్ పఠనం, తరావీ నమాజ్ భక్తి శ్రద్ధలతో చేపట్టే ముస్లిం సోదర, సోదరీమణులకు పామూరు పట్టణ టిడిపి నాయకులు వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలిపారు. అల్లా దయతో క్రమశిక్షణ, శాంతి, సహనం, దాన గుణంతో కఠోర ఉపవాస దీక్షలు సాగాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని తెలిపారు.

## రంజాన్ చాంద్ ముబారక్ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 1)



మార్చి 1వ తేదీన నెలవంక కనిపించింది. పవిత్ర రంజాన్ మాసం ఆరంభమైంది. నెలంతా ఉపవాసాలు, పవిత్ర ఖురాన్ పఠనం, తరావీ నమాజ్ భక్తి శ్రద్ధలతో చేపట్టే ముస్లిం సోదర, సోదరీమణులకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు శుభాకాంక్షలు తెలిపారు. అల్లా దయతో క్రమశిక్షణ, శాంతి, సహనం, దాన గుణంతో కఠోర ఉపవాస దీక్షలు సాగాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని తెలిపారు.

## ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ మాస ఆరంభ శుభాకాంక్షలు


### మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు



(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 1)
ఆదివారం నుంచి రంజాన్ నెల ప్రారంభం కానున్నందున, కఠోర ఉపవాస దీక్ష చేపట్టే ముస్లిం సోదర,సోదరీమణులకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పామూరు మండలం టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు తెలిపారు. వేసవిలో రంజాన్ దీక్షలు చేసే ప్రతి ఒక్కరూ దైవచింతనతో పాటు, ఆరోగ్యంపై కూడా తగిన శ్రద్ధ వహించి జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నట్లు మండల అధ్యక్షుడు పువ్వాడి తెలిపారు. అల్లాహ్ దయతో ప్రార్థనా, దాతృత్వంతో కూడిన స్వీయ దీక్షలు పూర్తిచేసి, సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నానని పామూరు మండలం టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎరిక్షన్ బాబు




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, మార్చి 1)
యర్రగొండపాలెం పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఇందిరా నగర్‌లో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు స్వయంగా పాల్గొని పింఛన్లను పంపిణి చేశారు. కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయకత్వంలో పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణి చేశామన్నారు. ఉదయం 10 గంటలకే యర్రగొండపాలెం నియోజకవర్గంలో సచివాలయ సిబ్బందితో కలిసి 90% పింఛన్లను పంపిణీ చేసామన్నారు. వృద్దాప్య, వితంతు పింఛన్ దారులకు 4వేలు, వికలాంగులకు 6వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆయుధాల పై అవగాహన కల్పించిన సర్కిల్ ఇన్స్పెక్టర్





(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 1)
పామూరు పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం విద్యార్థిని, విద్యార్థులకు ఆయుధాలు, వాటి పనితీరు గురించి పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రేమ ఇన్స్టాగ్రామ్ రీల్స్ వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు విద్యపై దృష్టిపెట్టి మంచి లక్ష్యాన్ని సాధించాలని, వారిపై ఉన్న వాళ్ళ తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలని ఆయన అన్నారు. యువత తప్పుడు దారిలో నడవకూడదు అని బంగారు భవిష్యత్తుకు బాట వేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, మార్చి 1)
అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు మార్కాపురం ఐసీడీఎస్ ప్రాజెక్ట్‌లో ఈ నెల 1వ తేదీ నుండి ఈ నెల 8వ తేదీ వరకు నిర్వహించనున్నారు. అందులో భాగంగా మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా మార్కాపురం తహసీల్దార్ చిరంజీవితో సైకిల్ ర్యాలీకి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఆడ బిడ్డ పేరు మీద మొక్క నాటటం, పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చిరంజీవి, సీడీపీవో బి.సుశీలదేవి, సూపర్‌వైజర్స్, అంగన్వాడీ కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం కోసం పోరాడుదాం

### పిఓడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి పద్మ పిలుపు
### మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా పిఓడబ్ల్యు పోస్టర్ ఆవిష్కరణ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 1)
సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం కోసం పోరాడాలని, సమాజంలో విచ్చలవిడిగా స్త్రీలపై జరుగుతున్న లైంగిక హింసను ప్రతిఘటించాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి పద్మ పిలుపునిచ్చారు. సమాన పనికి సమాన వేతనాలు కోసం, ఆరోగ్య సంరక్షణ హక్కుల కోసం, విద్య కోసం, సమాజంలోనూ ఇంట్లో ఉన్న వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమించాలని, బి.పద్మ కోరారు. ప్రజా సమస్యలు పరిష్కరించలేని మోడీ ప్రభుత్వం వాటిని పక్కదోవ పట్టించడం కోసం కుంభమేళాలు తదితర మత కార్యక్రమాల ద్వారా కాలం వెళ్ళబుచ్చుతుందన్నారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవం సంధ్బంగా మార్చి 8న ఒంగోలు ఎన్జీవో హెమ్‌లో జరుగుతున్న పిఓడబ్ల్యు రాష్ట్ర విలీన సభను జయప్రదం చేయాలని కూడా ఆమె కోరారు. ఈ సభ సందర్భంగా ఈరోజు జిల్లా కార్యాలయం లో పిఓడబ్ల్యు పోస్టర్ ను ఆమె ఆవిష్కరించారు. పి ఓ డబ్ల్యు ప్రకాశం జిల్లా కార్యదర్శి వి.మంజుల మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మనువాద, పితృ స్వామిక ఆధిపత్య భావజాలంతో మహిళలను తిరోగమనం వైపు మళ్లిస్తున్నారనీ విమర్శించారు.మహిళలు తమ హక్కుల కోసం సమానత్వం కోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఈ సభకు మహిళలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సీహెచ్ పద్మ, అమ్మాజీ, సుజాత, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## హద్దు మీరితే శిక్ష తప్పదు

### ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలి
### రోడ్డు భద్రత నియమాలు అనుసరించి వాహనం నడపండి
### పామూరు సిఐ భీమానాయక్



(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 1)
జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు, కేంద్ర మోటార్ వెహికల్ చట్టం మార్చి ఒకటవ తేదీ నుండి అమలులోకి వస్తుందన్న ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ పెరిగిన ట్రాఫిక్ చలానా గురించి పామూరు పోలీస్ స్టేషన్లో తెలియజేశారు. మార్చి ఒకటి నుండి కొత్త చలానాలు అమల్లోకి వస్తున్నందున ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ తమ వాహనాలకి సంబంధిత డాక్యుమెంట్స్ అన్నీ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రమాదాల నుంచి జాగ్రత్తగా ఉండాలని, ఎవరు కూడా పెరిగిన చలానా బారిన పడవద్దని, ప్రతి వాహనదారుడు పోలీసు వారికి సహకరించాలని తెలిపారు. గతంలో హెల్మెట్ లేకుంటే వాహనం నడుపుతున్నందుకు 135 రూపాయలు ఉండగా ప్రస్తుతం వెయ్యి రూపాయలు అదే విధంగా అన్ని కారణాల చలనాలు పెరిగాయి. లైసెన్స్ రిజిస్ట్రేషన్ భీమా డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం తాగి డ్రైవింగ్ చేయకూడదన్నారు. వాహనదారులు కేంద్ర మోటార్ వెహికల్ చట్టం గురించి తెలుసుకోవడం, ట్రాఫిక్ నియమాలను పాటించడం చాలా ముఖ్యమన్నారు. ఇది రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి, రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి సహాయపడుతుందన్నారు. అందరూ కూడా అప్రెండెన్స్ అయినా వాహన చట్టాన్ని గౌరవిస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ జరిమానా బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ ప్రజలను కోరారు.

## పెన్షన్ పంపిణి కార్యక్రమంలో జనసేన వీర మహిళ విజయలక్ష్మి గునుకుల

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 1)
రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ, ఏపి టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ సూచనలతో నెల్లూరు సిటీ, గుర్రాల మడుగు సంఘం, 16వ డివిజన్లో జనసేన వీర మహిళ గునుకుల విజయలక్ష్మీ ఉదయం 7 గంటల నుంచి పెన్షన్లు ఇంటి వద్దనే అందించారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ ఆశయాలకనుగుణంగా కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం ధ్యేయంగా రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. మంత్రి నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి నెల్లూరు నగర ప్రజల బాగోగులు ఎప్పటికప్పుడు చూసుకుంటారని, మోడల్ సిటీగా నెల్లూరును చేసేందుకు వారి శ్రమ ప్రశంశనీయం అని తెలిపారు. పేదలకు సంక్షేమ పథకాలు అందే విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళలు శాంభవి, నాయకులు నరహరి, విశ్వనాద్, వెంకటరమణ, ఆకాష్, హేమచంద్ర యాదవ్, యాసిన్, షాజహన్, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.





## ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు అండగా ఉంటా

### కష్టపడిన ప్రతి కార్యకర్త కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటా
### యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, మార్చి 1)
యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం సభ్యత్వ కార్డుల పంపిణి కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గంలోని ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు తాను అండగా ఉంటానని, ఏ సమస్య వచ్చినా మన కార్యాలయ తలుపులు తెరుచుకొనే ఉంటాయని ఎరిక్షన్ బాబు తెలిపారు. నియోజకవర్గంలో 60 వేలకు పైచిలుకు రికార్డు స్థాయిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులు నమోదు జరిగిందని తెలిపారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు గ్రామాలలో ప్రతి సభ్యత్వం తీసుకొన్న ప్రతి ఒక్కరికి కార్డు చేరవేయడంతో పాటు ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమం, అభివృద్ధి గురించి తెలియపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు మండల పార్టీ అధ్యక్షులు చేకూరి సుబ్బయ్య, పయ్యావుల ప్రసాద్, మేకల వలయరాజు, శ్రీనువాస్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, సీనియర్ నాయకులు శనగ నారాయణరెడ్డి , కాకర్ల కోటయ్య, రెంటపల్లి సుబ్బారెడ్డి, ఎంపీటీసీ వెంగయ్య, త్రిపురాంతకం మండల నాయకులు దేవినేని చలమయ్య, శ్రీనివాసరెడ్డి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.




## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

### నేలపాటి బ్రహ్మయ్య చౌదరి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 1)
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి వెంకటరావు అధ్యక్షతన శనివారం పదో తరగతి విద్యార్థులకు సరస్వతి పూజ, ఫేర్‌వెల్ నిర్వహించిన కార్యక్రమంలో బ్రహ్మయ్య చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి రోజుల్లో ప్రతి విద్యార్థి చదువు మీద దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధిస్తేనే సమాజంలో గౌరవ ప్రతిష్టలు దక్కుతాయన్నారు. తాను ఇదే పాఠశాలలో చదివి నేడు పాఠశాలలో సరస్వతి విగ్రహ ఏర్పాటుకు తనకు అవకాశం కల్పించిన ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాంకేతికతను ముందుకు తీసుకెళ్తూ విద్యార్థులకు సులభతరంగా పాఠ్యాంశాలు బోధించే విధంగా చర్యలు తీసుకోవడం శుభపరిణామన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి టెక్నాలజీని అందిపుచ్చుకొని రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా మంచి ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు తన తల్లి కీ.శే. నేలపాటి రామేశ్వరమ్మ జ్ఞాపకార్థం గత పదేళ్లుగా చేస్తున్న అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిడి చిరంజీవి తోపాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





# మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లాలో ఉత్తమ హాస్పిటల్‌గా తీర్చిదిద్దుతా

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 1)**

మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లాలోనే ఉత్తమ హాస్పిటల్‌గా తీర్చిదిద్దుతానని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం మార్కాపురంలోని ప్రభుత్వ వైద్యశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి థైరాయిడ్ మిషన్ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచామని, ఐసియూను త్వరలోనే అందుబాటులోకి తేవడానికి అన్ని సదుపాయాలు సమకూరుస్తున్నామని అన్నారు. త్వరలోనే మంత్రిని ఆహ్వానించి వీటన్నిటికీ ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా రోగులకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిండెంట్, వైద్య సిబ్బంది, సహాయక సిబ్బంది, తెలుగుదేశం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన ప్రత్యేక అధికారి డి వరలక్ష్మి



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 1)**

మండలంలోని పై రెడ్డిపాలెం గ్రామంలో శనివారం మండల ప్రత్యేక అధికారి వరలక్ష్మి చేతుల మీదగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. డి.వరలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పొన్నలూరు మండలంలో మొదటి రోజు సుమారు 90 శాతం పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని, సచివాలయం సిబ్బంది పింఛన్ లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి గౌరవప్రదంగా పంపిణీ చేస్తున్నారని, ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వం పంపిన సందేశం వినిపిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ సుజాత, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం జె రవికుమార్, గ్రామ నాయకులు కర్ణ కోటిరెడ్డి, పంచాయితీ కార్యదర్శులు ఎం.రమణమ్మ, ఎం.నారాయణ,డిఏలు సంధ్య, శ్రీలేఖ, వెంకట ప్రసాద్, గ్రామ సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరలోనే పింఛన్ మంజూరు చేయిస్తా టీడీపీ మండల అధ్యక్షుడు తోట వెంకట శ్రీను



**(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 1)**

పింఛన్ రాలేదని బాధపడుతున్న మహిళ వద్దకు వెళ్లి టీడీపీ మండల అధ్యక్షులు తోట వెంకట శ్రీను వెంటనే స్పందించారు. ప్రస్తుతం ఆన్లైన్ పోర్టల్ అందుబాటులో రాలేదని, త్వరలో లాగిన్ వచ్చిన వెంటనే మొట్ట మొదటి ఫించన్ మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా కార్యకర్తలకి అండగా ఉంటుందని, ఏ చిన్న సమస్య వచ్చిన తక్షణం స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# శాంతినేకతన్ లో ఘనంగా ఫేర్వేల్ డే వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, కొండపి, మార్చి 1)**

మండలంలోని అన్నకర్లపూడిలోని శాంతినికేతన్ హైస్కూల్లో శనివారం ఘనంగా ఫేర్వేల్ పార్టీ వేడుకలు నిర్వహించారు. ఈ ఫేర్వేల్ పార్టీలో చిన్నారుల నృత్యాలు, ఆటపాటలతో పాఠశాల ప్రాంగణమంతా పండగ వాతావరణం సంతరించుకుంది. ఈ ఫేర్వేల్ పార్టీ వేడుకలకు విద్యార్థిని, విద్యార్థి వారి తల్లిదండ్రులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఫేర్వెల్ పార్టీ ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున పాఠశాల కరస్పాండెంట్ మలసాని హరినాథ్ కృతజ్ఞతలు తెలిపారు.





# నిరుద్యోగ యువతకు శిక్షణ





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 1)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంకల్ప ప్రోగ్రాంలో భాగంగా ఫిబ్రవరి 24వ తేదీ నుంచి మార్చి ఒకటో తేదీ వరకు శ్రీ హర్షిణి డిగ్రీ కాలేజ్, ఒంగోలు నందు ఎంటర్ప్యూర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రాంను ఐ.ఎల్.ఓ ఎంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రాం సర్టిఫైడ్ ట్రైనర్స్‌తో 80 మంది నిరుద్యోగ యువతులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమం ముగింపు రోజు సందర్భంగా ముఖ్య అతిథులుగా శ్రీమన్నారాయణ సీ.ఈ.వో , జిల్లా యువజన శాఖ, రవితేజ యాదవ్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ,ఆంజనేయులు , శ్రీ హర్షిని గ్రూప్ ఆఫ్ కాలేజెస్ డీన్ , ప్రిన్సిపల్ తదితరులు విచ్చేసి యువతకు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం శ్రీను, ఏడీఎస్‌డీఈ కె. సాయి ప్రణీత,ఎన్‌టీవో ఎస్‌కే బాషా, డీపీవో ఏపీఎస్ఎస్ డీసీ,ఐఎల్ఓ సర్టిఫైడ్ ట్రైనర్లు రవీంద్ర , ప్రదీప్ ,తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ చాంద్ ముబారక్ తెలిపిన ఎరిక్షన్ బాబు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, మార్చి 1)**

నెల వంక కనిపించింది. పవిత్ర రంజాన్ మాసం ఆరంభమైంది. నెలంతా కఠోర ఉపవాసాలు, పవిత్ర ఖురాన్ పఠనం, తరావీ నమాజ్ భక్తి శ్రద్ధలతో చేపట్టే ముస్లిం సోదర,సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. అల్లా దయతో క్రమశిక్షణ, శాంతి, సహనం, దాన గుణంతో కఠోర ఉపవాస దీక్షలు సాగాలని అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నానని ఎరిక్షన్ బాబు తెలిపారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణి చేసిన టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి

**(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 1)**

పామూరు పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని సీతారాముని తోట , అంకాలమ్మ వీధిలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు స్వయంగా పాల్గొని పింఛన్లను పంపిణి చేశారు. కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయకత్వంలో పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణి చేశామన్నారు. ఉదయం 10 గంటలకే పామూరు పట్టణ సచివాలయ సిబ్బందితో కలిసి 90% పింఛన్లను పంపిణీ చేసామన్నారు. వృద్ధాప్య, వితంతు పింఛన్ దారులకు 4వేలు, వికలాంగులకు 6వేలు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఖాజా రహమతుల్లా మండ్ల రమణయ్య పసుపులేటి నారాయణ ప్రభుత్వ అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 1)**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి శనివారం అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. రమాదేవి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళలంతా శాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవడానికి ఐక్యరాజ్యసమితి కట్టుబడి ఉందని ప్రకటించింది. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడంతోపాటు ఒక కొత్త థీమ్ ను కూడా ప్రవేశపెడుతుంది. మహిళలు సాధించిన విజయాల గురించి మాట్లాడడమే కాకుండా లింగ ఆధారిత భేదాలు, సమానత్వం, లక్ష్యం, మహిళా హక్కులు మొదలైన వాటి గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.వెంకట్రావు, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, ఎంఈఓ హరిబాబు, అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.



# పింఛన్ కార్యక్రమం నిర్వహించిన వీఆర్వో





**(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 1)**

కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు పింఛన్ పంపిణీలో భాగంగా శనివారం ఉదయం ఆరు గంటల నుండి కంభం మండలం కందులాపురం పంచాయతీ 40వ బూతులోని ఆరాఫత్ నగర్‌లో కందులాపురం విఆర్వో షేక్ దాదాపీరా పింఛన్ దారుల ఇంటింటికి తిరిగి వివరాలు తెలుసుకొని పింఛన్‌లు అందించారు. ప్రతినెల ఒకటవ తేదీన క్రమం తప్పకుండా పింఛన్లు ఇంటికి తెచ్చి ఇస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని పింఛన్ దారులు ఆనందం వ్యక్తంచేశారు.

# 21వ డివిజన్‌లో ఎన్టీఆర్ భరోసా పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 1)**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశాలతో 21వ డివిజన్‌లో శనివారం ఉదయం 7 గంటల నుండి ఇంటింటి తిరిగి ఎన్టీఆర్ భరోసా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గొల్లపూడి బాబురావు, డివిజన్ పార్టీ సీనియర్ నాయకులు యనమల సురేష్, బూత్ కన్వీనర్లు గుంజి నరసింహారావు, పఠాన్ నాయబ్ రసూల్, సచివాలయం అధికారులు, డివిజన్ తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

